Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

బుధవారం, అక్టోబర్ 16, 2024 | సంపుటి - 20 | సంచిక 22 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## డీఎస్సీ కౌన్సిలింగ్ యధాతథం

### హాజరు కావాలంటూ అభ్యర్థులకు సమాచారం

హైదరాబాద్ : డీఎస్సీ ఉపాధ్యాయ పోస్టింగ్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసినట్లు మంగళవారం ఉదయం విద్యాశాఖ ప్రకటించినప్పటిక ఈసాంకేతిక సమస్య పరిష్కారం కావడంతో వెంటనే మళ్లీ కౌన్సిలింగ్ ప్రారంభించింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో విద్యాశాఖ కీలక ప్రకటన చేసింది. 2లో






# దేశాభివృద్ధికి కలిసి ముందుకెళ్దాం

## వీఎల్ఎఫ్ శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్

### రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు

### దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం



**పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు.**

హైదరాబాద్ :

రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. మిగతా 2లో

### రోణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం

**సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**

రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు.

## ఆత్మనిర్భర్‌'లో భాగంగా.. డేటా సెంటర్లు

### దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది

### టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ




న్యూఢిల్లీ :

నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్య క్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 2లో

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు


### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి


2లో

హైదరాబాద్ : రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో

## గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

### పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు



హైదరాబాద్ : గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మిగతా 2లో

## ఎపిలో ప్రజలకు సేవ చేయలేరా

### క్యాట్‌ను ఆశ్రయించిన ఐఎఎస్‌లకు ప్రశ్న?

న్యూఢిల్లీ : ఎపిలో ప్రజలకు సేవ చేసేందుకు ఉన్న ఇబ్బంది ఏమిటని ఐఎఎస్ అధికారులను క్యాట్ ప్రశ్నించినట్లు సమాచారం. రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి.సృజనలు కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై 2లో



## మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నగారా

- మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్
- జారఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13, 20న ఎన్నికలు
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు
- ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక
- కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి



న్యూఢిల్లీ :

మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహా రాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రక టించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకట ిస్తారు. గెజిట్ నోటిఫి ికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామి నేషన్ల గడువు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామి నేషన్ల ఉప సంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖాడ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగ నున్నట్టు సీఈసీ ప్రక టించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. 2లో

## ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



హైదరాబాద్ : రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గురుకుల భవనాలకు అ÷-దదె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని కేటీఆర్ విమర్శించారు. చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించ కుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అ÷-దదె, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా? 2లో

## రాడార్ కేంద్రం ఏర్పాటుపై రాజకీయమా

### కెటిఆర్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి


2లో

## డిఎస్సీ కౌన్సిలింగ్ యధాతథం

డీఎస్సీ కౌన్సెలింగ్‌ను మంగళవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో తలెత్తిన సాంకేతిక సమస్యలను అధికారులు పరిష్కరించారు. దీంతో కౌన్సెలింగ్‌కు వచ్చి వెనుదిరిగిన వారికి ఆయా జిల్లాల డీఈవోలు కౌన్సెలింగ్‌కు రావాలని మళ్లీ సమాచారం ఇచ్చారు. డీఎస్సీ 2024 ద్వారా ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకున్న కొత్త టీచర్లకు మంగళవారం పోస్టింగ్‌లు ఇవ్వనున్నట్లు పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. నూతన టీచర్లు ఆయా డీఈఓలు సూచించిన కార్యాలయాల్లో జరిగే కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించారు. అయితే సాంకేతిక కారణాలతో కౌన్సెలింగ్ వాయిదా పడింది. కాగా, కౌన్సెలింగ్ బుధవారం ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కానీ సమస్య పరిష్కారం కావడంతో మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌన్సెలింగ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

## ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

## రాడార్ కేంద్రం ఏర్పాటుపై రాజకీయమా

హైదరాబాద్ : తెలంగాణకు గర్వకారణమైన రాడార్ ప్రాజెక్టుపై భారాస, కేసీఆర్ కుటుంబం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి మండిపడ్డారు. భారాస అధికారంలో ఉన్నప్పుడే దీనికి సంబంధించిన జీవోలు ఇచ్చారని గుర్తు చేశారు. భారాస అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరొక మాట మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేవీ రాడార్ స్టేషన్‌కు సహకరించాల్సింది పోయి వ్యతిరేకంగా పోరాటం చేస్తామంటున్నారని విమర్శించారు. దేశ భద్రత, సమగ్రతకు వ్యతిరేకంగా పోరాటం చేస్తారా..? అని నిలదీశారు. రక్షణ శాఖకు సంబంధించిన షిప్స్‌ను కమ్యూనికేట్ చేసే రాడార్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణకు ఎంతో పేరు వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టు జిల్లా అటవీ శాఖ నుంచి కేంద్ర పర్యావరణ శాఖ వరకూ అన్ని అనుమతులు పొందిందని చెప్పారు.

## చౌక బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్టేది

### అధికారుల ఆదేశాలు బేఖాతర్

హైదరాబాద్ : ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినా పెద్దగా ప్రయోజనం చేకూరడం లేదు. రూపాయి కిలో బియ్యం ఇప్పుడు పెద్ద వ్యాపారంగా మారింది. పేదలు ఎవ్వరూ రూపాయి బియ్యాన్ని పెద్దగా తినడం లేదు. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్ పెట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టం చేసింది. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గట్టిగా పనిచేస్తోంది. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలిస్తారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తేదారులపై చర్యలు తీసుకుంటారు.

## ఇవిఎంలను తప్పు పట్టడం సరికాదు

### ఎగ్జిట్ పోల్స్‌కు అనుకూలంగా ఉంటే కరెక్టా: సిఇసి

న్యూఢిల్లీ : ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మరోసారి తోసిపుచ్చారు. ఎగ్జిట్ పోల్స్ కు అనుకూలంగా ఉంటే ఇవిఎంలు కరెక్ట్ అని లేకుంటే రాంగ్ అనే వాదన సరికాదన్నారు. ఓటింగ్‌లో పాల్గొనడం ద్వారా ప్రజలే ఈ ప్రశ్నలకు సమాధానాలిస్తారని అన్నారు. ఈవీఎంలు 100 శాతం ఫుల్‌ప్రూఫ్‌గా ఉన్నాయని చెప్పారు. ఈవీఎంల పనితీరుపై బీజేపీయేతర పార్టీలు తరచు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలపై సీఈసీ స్పందించారు. ఈ ఆరోపణలన్నీ నిరాధారమైనవని అన్నారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే సమయంలోనూ ఇదే ప్రశ్నలు అడిగితే మళ్లీ మళ్లీ ఇదే సమధానమిస్తామన్నారు. కేరళలోని వయనాడ్, మహారాష్ట్రలోని నాందేడ్, పశ్చిమబెంగాల్‌లోని బసిర్‌హాట్ లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది.

# దేశాభివృద్ధికి కలిసి ముందుకెళ్దాం

సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగు తాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్, హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా.. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం... దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు.. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు... దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు. ' ఇక్కడ ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయానికి వచ్చేవారిని అనుమతించాలని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. ఆలయానికి ఇబ్బందులు కలిగించొద్దని కోరుతున్నా.. ప్రజల సెంటిమెంట్, విశ్వాసాన్ని గౌరవించి ఆలయానికి వెళ్లేందుకు దారి ఇవ్వాలని కోరుతున్నా.. ఈ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే విద్యా సంస్థల్లో ఈ ప్రాంత ప్రజలకు 1/3వ వంతు సీట్లు కేటాయించాలని రేవంత్ రెడ్డి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రత విషయంలో హైదరాబాద్ వ్యూహాత్మక ప్రాంతమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మన పార్టీలు వేరు కావొచ్చు.. సిద్ధాంతాలు వేరు కావొచ్చు. దేశ భద్రత, రక్షణ విషయంలో మేం ఎప్పుడూ మీతో కలిసి వస్తాం. దేశ రక్షణ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు మంచి పేరుంది. వీఎల్ఎఫ్ ఏర్పాటుకు అత్యంత వ్యూహాత్మక ప్రాంతం వికారాబాద్ జిల్లా. కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తూ వివాదాలకు తెరలేపుతు న్నారు. దేశ భద్రత ప్రాజెక్టులకు రాజకీయం చేయడం సరికాదు. ఈ ప్రాజెక్టుకు భారాస ప్రభుత్వం అన్ని అనుమతులు ఇచ్చింది. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయనివ్వం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తదితరులు కూడా పాల్గొన్నారు.

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసెందుకు, అవసరమైన బ్జడెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారని సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్‌లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు, ఇతర సాధనాల సేకరణ గురించి కూడా సమావేశంలో చర్చించారు. అవసరమైన పరికరాలు, శిక్షణ అందించడం ద్వారా అగ్నిమాపక శాఖలోని 10 బృందాలను ఎస్‌డిఆర్ఎఫ్ స్టేషన్‌లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు డిజ్ ÷ర్ సర్వీసెస్ నాగి రెడ్డి తెలిపారు. అదేవిధంగా ÷ఉ÷ఖ బెటాలియన్‌ల నుండి మొత్తం 1000 మంది సిబ్బంది (ఒక్కో సంస్థ 100 మంది సిబ్బందితో కూడినది) అగ్నిమాపక శాఖ సిబ్బందితో సమానంగా శిక్షణ పొందుతారు. ఈ బృందాలను అత్యవసర పరిస్థితిలో సంబంధిత ప్రదేశాలలో అందుబాటులో ఉంచబడతారు. శిక్షణ కోసం ఎన్‌డిఆర్ఎఫ్ సేవలను వినియోగించుకుంటామని ఆయన తెలిపారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నగారా

తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బీజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

## గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు.తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్ల పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

## బుద్ధి మార్చుకోని కెనడా ప్రభుత్వం

### భారత్‌పై ఆంక్షలకు వెనకాడమంటూ ప్రేలాపనలు

న్యూఢిల్లీ : ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య జరిగిన దగ్గరినుంచి భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతోన్న కెనడా.. తన బుద్ధి మార్చుకోవడం లేదు. ఇప్పుడు ఏకంగా భారత్‌పై ఆంక్షలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు. నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామంటూ రెచ్చగొట్టేలా స్పందించారు. నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మను చేర్చడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ భగ్గుమన్నాయి. దీనిపై తాజాగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో న్యూదిల్లీపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తునకు భారత్ సహకరించడం లేదని ఆరోపించారు. అయితే, కెనడా ఆరోపణలు న్యూదిల్లీ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఎలాంటి సాక్ష్యాలు ఇవ్వకుండా ఒట్టావా నిరాధార ఆరోపణలు చేస్తోందని మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా కెనడా ప్రభుత్వం మన రాయబారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, పెద్దఎత్తున బురద జల్లే ప్రయత్నం చేస్తోందని తీవ్ర పదజాలంతో ఆక్షేపించింది. తాజా పరిణామాల నేపథ్యంలో సంజయ్‌కుమార్ వర్మను, మరికొందరు అధికారుల్ని అక్కడినుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలని కూడా నిర్ణయం తీసుకుంది. వారు ఈనెల 19వ తేదీ రాత్రి 11.59 గంటల్లోగా భారత్‌ను వీడి వెళ్లాలని గడువు విధించింది. ప్రతిగా కెనడా సైతం ఆరుగురు భారత దౌత్యాధికారుల్ని బహిష్కరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇది ఇంతటితో ఆగలేదు. ఈసారి గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరును తెరపైకి తెచ్చింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడా భూభాగంపై పని చేస్తున్నారంటూ తీవ్రంగా ఆరోపించింది. తాజాగా ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ ఆంక్షల ప్రస్తావన తెచ్చారు. మరోవైపు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తో భారత ఏజెంట్లకు సంబంధాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడాలో పని చేస్తున్నారంటూ ఆరోపించింది. 'కెనడాలో ఉన్న భారత ఏజెంట్లు ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి పని చేస్తున్నాయి' అని ఆరోపించింది. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన దర్యాప్తు పురోగతి వివరాలను రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు సోమవారం రాత్రి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఏజెంట్లు తమ భూభాగంపై హత్యలు, హింసాత్మక కార్యకలాపాలకు (బ!సతినీబీబ ఇ÷సతిపతినిజీ జీఇ÷బితిలతిబా) పాల్పడుతున్నారంటూ ఆరోపించారు. కెనడాలోని దక్షిణాసియా కమూనిటీని ముఖ్యంగా ప్రో ఖలిస్థానీలను భారత ఏజెంట్లు లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నేర కార్యకలాపాల్లో బిష్ణోయ్ గ్రూప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఈ గ్యాంగ్‌కు భారత ప్రభుత్వ ఏజెంట్లతో సంబంధాలు ఉన్నట్లు తాము విశ్వసిస్తున్నామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## ఎపిలో ప్రజలకు సేవ చేయలేరా

డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నించింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లో నే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.

## ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేదు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదు. రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి.. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాట మాడుతోంది. ఢిల్లీకి మూటలు పంపించటంపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులకు మేలు చేయటంలో లేదా? కాలేజీలు నిరవధికంగా బంద్ చేస్తామని హెచ్చరించినా, సర్కారుకు చీమ కుట్టినట్లైనా లేదా? వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

## లండన్‌లో తొలిసారి అలయ్‌బలయ్

### హాజరైన ప్రవాస తెలంగాణ వాసులు

హైదరాబాద్ : హైదరాబాద్ తర్వాత ప్రపంచంలోనే మొట్టమొదట సారిగా పరాయి గడ్డపై అలాయి బలాయి సాంస్కృతికి నాంది పలికారు. ప్రతి దేశంలో ఇప్పుడు ఎన్నో కుల సంఘాలు మత సంఘాలు రాష్ట్ర సంఘాలు, జిల్లా సంఘాలు ఇలా తెలుగు వారందరూ ఏదో ఒక సంస్థ ద్వారా సంఘాల ద్వారా విడిపోయి ఉన్నారు అందరిని కులాలకు మతాలకు అతీతంగా అందరిని ఒక వేదికపై తీసుకువచ్చి తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరు అన్నదమ్ములు వాళ్ళు కలిసి ఉండాలని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ సందర్భంగా సీక్క చంద్ర శేకర్ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యూకే నలుముల నుండి వచ్చిన మిత్రులు వివిధ రాజకీయ పార్టీలకు, సంస్థలకు చెందిన ప్రముఖులు మరియు డాక్టర్స్ ,ఇంజనీర్స్ వివిధ వ్యాపారాలకు సంబంధించిన వ్యాపారవేత్తలు అందరూ ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని ,ఈ యొక్క ఆలయబలై ప్రతి సంవత్సరం ఇంకా అంగరంగ వైభవంగా చేసుకోవాలని కొనియాడారు. వివిధ తెలంగాణ రుచికరమైన వంటలు ఈ కార్యక్రమం లో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. మొదటి గా అలయ్ బలై కండువా కప్పి ప్రారంభించడం జరిగింది, యూకె లో 20 సంవత్సరాల ఆయన సందర్భంగా కూడా ఒక మంచి తటస్థ వేదిక నాంది పలకడం కూడా ఎంతో ఆనంద దాయకం అన్ని అలై బలై సభ్యులు కొనియాడారు.. ఎన్నో సంవత్సరాలుగా ఉంటూ కూడా ఎంతో మంది మిత్రులను కలిసిన సందర్భాలు తక్కువ , దశాబ్ కిందటి మిత్రులను కూడా ఈ వేదిక ద్వారా కలుసుకోవడం అలాగే ఎటువంటి జెండా, అజెండా ఈ కార్యక్రమానికి లేదని ఇది కేవలం స్నేహపూర్వక కలయికనే మరియు జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకొని అందరూ అలైబలే చెప్పుకొని తారతమ్యాలను మరచి ఎంతో ఆనందంగా ఈ కార్యక్రమం చేసుకున్నారని ఈ సందర్భంగా సభ్యులు అతిధులు కొనియాడారు.

## ప్రజావాణికి 406 దరఖాస్తులు

హైదరాబాద్ : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 406 దరఖాస్తులు అందాయి. గృహనిర్మాణ శాఖకు సంబంధించి 174, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 38, విద్యుత్ శాఖ కు సంబంధించి 38, మైనారిటీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 34, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 30, ఇతర శాఖలకు సంబంధించి 92 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# పెద్దపల్లి వార్డులల్లో 1.27 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే విజయరమణ రావు



**పెద్దపల్లి, అక్టోబర్ 15 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని 26,27,28 వార్డులల్లో టీయుఎఫ్ ఐ డీసి నిధుల, ప్యాకేజి నెం – 2 ద్వారా 75.00 లక్షల రూపాయలతో శ్రీనిఖ హాస్పిటల్ నుండి సాయి టిఫిన్ సెంటర్ వరకు బి.టి. రోడ్డు సి.సి.డ్రైనేజీ నిర్మాణం మరియు 29,31 వార్డుల్లో 52.00 లక్షల రూపాయల నిధులతో జెండా చౌరస్తా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు వయా పెద్దపల్లి మున్సిపల్ ఆఫీస్ బి.టి. రోడ్డు నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసిఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుశెంకు స్థాపనచేశారు అనంతరం వారు మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పలు వార్డులల్లో 1 కోటి 25 లక్షల రూపాయల నిధులతో రోడ్లు, డ్రైనేజీలకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అలాగే దశల వారిగా పెద్దపల్లిలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని. పట్టణంలో 30 కోట్ల రూపాయల నిధులతోని అభివృద్ధి కార్యక్రమాలకు టెండర్లు పూర్తి చేసుకొని త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని అలాగే పట్టణంలోని శంకర్ గంజ్ లోని ప్రజల సహకారంతో 60 ఫిట్ల వెడల్పుతో డ్రైనేజితో పాటు రోడ్డు నిర్మాణం చేపడుతాం అని ఈ శంకర్ గంజ్ ప్రాంతం నిత్యం ప్రజలతోని రద్దిగా ఉండే ప్రాంతం అని పట్టంలో విద్యుత్ సమస్యలు ఎక్కడ ఎక్కడ ఇబ్బందులు ఉన్న పరిష్కారం చేసి రోడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.సాయి టిఫిన్ సెంటర్ నుండి రాజీవ్ రహదారి వరకు పాడైపోయిన రోడ్డును నూతనంగా వెడెల్పుతో పాటు రాజీవ్ రహదారి వరకు రోడ్డు నిర్మాణం చెప్పట్టడం కోసం ఈరోజు భూమి పూజ చేయడంతో త్వరలోనే పనులు ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు.పట్టణంలో త్రాగునీటి సమస్య నా దృష్టికి రావడం జరిగిందని దానికి అనుగుణంగా అమృత్ 2.%ా% పథకంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలో 25 కోట్ల రూపాయలతోని వాటర్ సప్లయ్ పనులకు టెండర్లు పూర్తి కావడం జరిగింది కొన్ని పనులు ప్రారంభించుకోవడం జరిగింది. ఎక్కడ ఎక్కడైతే త్రాగు నీటి సరఫరా పైపు లైన్ లేదో అమృత్ పథకం ద్వారా పైపు లైన్ నిర్మాణం చేసి త్రాగు నీటి సమస్య లేకుండా చేయడం జరుగుతుంది అని ఈ సందర్భంగా తెలిపారు.నేను ఎమ్మెల్యే గా గెలిచిన తరువాత 2 నుండి 3 సార్లు పెద్దపల్లి పట్టణంలోని త్రాగు నీటి సమస్యపై అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని





గతంలో ఉన్న పాలకులు అప్పుడు ఉన్న ప్రభుత్వం మిషన్ భగీరథ కార్యక్రమం తీసుకొని వచ్చి త్రాగునీటి వ్యవస్థను నిర్వీర్యం చేయడం జరిగిందని విమర్శించారు. అమృత్ పథకంలో ఆర్డివో కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో 10 లక్షల లీటర్లతో వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు. గత పాలకుల నిర్వీర్యం ద్వారానే పట్టణంలో మంచి నీటి సమస్యలు రావడం జరిగిందని అన్నారు. పట్టణంలో త్రాగు నీటి సమస్య లేకుండా చందపల్లి, ఆర్డీఓ కార్యాలయంలో,రంగంపల్లి లో 3 వాటర్ ట్యాంక్ నిర్మాణాలు చెప్పట్టడం జరుగుతుందాని మార్చ్ వరకు త్రాగునిటీ సమస్య లేకుండా చేస్తానని తెలిపారు. రోడ్లు, డ్రైనేజిల నిర్మాణల విషయంలో నాణ్యతతో కూడిన నిర్మాణాలు చెప్పట్టాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి విషయంలో కృత నిశ్చయంతో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి

## - హిందూ ఐక్యవేదిక ధర్మపురి

**ధర్మపురి అక్టోబర్ 15, (ది క్రైమ్ న్యూస్):** అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని హిందూ ఐక్యవేదిక ధర్మపురి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ధర్మపురి పట్టణంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో గాజు బాస్కర్ మాట్లాడుతూ సికింద్రాబాద్‌లోని కుమ్మరి గూడలో ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని కొందరు మతోన్మాదులు ధ్వంసం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆ అమ్మవారిని అక్కడ విగ్రహాన్ని ఎవరైతే మతోన్మాదులు ధ్వంసం చేశారో వారిని కఠినంగా శిక్షించాలని ధర్మపురి పట్టణ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి స్థానిక పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని భాస్కర్ వివరించారు. ఈ అమ్మవారు సుమారు 200 సంవత్సరాలు గల చరిత్ర ఉందని అలాంటి అమ్మవారి విగ్రహాన్ని కొందరు మతోన్మాదులు ధ్వంసం చేయడం చాలా బాధాకరం అని వారిని కఠినంగా శిక్షించాలని ఇకముందు ఇలాంటివి పునావృతం కాకుండా చూడాలని ధర్మపురి హిందూ ఐక్యవేదిక తరపున డిమాండ్ చేస్తున్నట్లు బాస్కర్ పేర్కొన్నారు. పోలీసుల కథనం ప్రకారం ధ్వంసం చేసిన దండగుడిని ఒక సైకోగా ఒక మతస్థిమితం లేని వ్యక్తిగా చూపిస్తున్నారని, మేము రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ను ఒకటే అడుగుతున్నాం మీ మతిస్థిమితం లేని సైకోలకు కేవలం మా హిందూ దేవి దేవతల విగ్రహాలు, గుల్లే కనిపిస్తాయా? వేరే అన్య మతస్థులవి కనిపించవా అని ప్రశ్నించారు. అసలు ఈ సైకోలు మతిస్థిమితం లేని వారు అనేవారు ఉన్నారు కదా వారి వెనక ఎవరున్నారు. ఇది ఎవరు నడిపిస్తున్నారు. వారిని కూడా కఠినంగా శిక్షించాలని సర్వేజనా సుఖినోభవంతు అనేది కేవలం మా హిందూ ధర్మంలో మాత్రమే ఉన్నది ఇలా మతోన్మాదుల వలె వేరే అన్ని మతస్తుల గుళ్లను దేవుళ్ళను ధ్వంసం చేయమని మాకు ఎవరూ చెప్పాలేదు అని అన్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో మా హిందువులు నమ్మకంతో పూజిస్తున్న గుళ్లను దేవుళ్ళను ధ్వంసం చేస్తున్నారని, ఇది చాలా బాధాకరం మన దేశంలో హిందువులు మెజార్టీ ఉన్నప్పుడే ఇన్ని దారుణాలు జరుగుతున్నాయి అదే హిందువులు మైనార్టీగా పడిపోతే మన హిందువుల పరిస్థితి ఏంటో ఒకసారి హిందూ సమాజం ఆలోచించాలని





హిందూ ఐక్యవేదిక సభ్యులు బాస్కర్ పేర్కొన్నారు. మన హిందువులకు భారతదేశం తప్పించి వేరే దేశం మనకు రక్షణ లేదు అని మన హిందువులకు హిందువే రక్షకుడు మన హిందువులకు హిందువే బంధువు కాబట్టి హిందూ సమాజం ఆలోచించాలని తెలిపారు. ఈ మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని హిందూ సమాజం బయటకు వచ్చి పోరాడే సమయం వచ్చిందని బాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక ధర్మపురి సభ్యులు విశ్వహిందూ పరిషత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓపి విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలి

**- ఔట్ పేషెంట్ విధుల సమయంలో ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తే కఠిన చర్యలు**

**- జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రులలో ఔట్ పేషెంట్ విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా కేంద్రంలో ఉన్న జిల్లా ఆసుపత్రి ,మాత శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లాలోని అవుట్ పేషెంట్ రిజిస్ట్రేషన్ కౌంటర్లు, వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, తెలంగాణ డయాగ్నస్టిక్ కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఔట్ పేషంట్ చాంబర్ లలో లిస్ట్ పేర్కొన్న ప్రకారం 4 వైద్యులు 12.40 నిమిషాలకు అందుబాటులో లేకపోవడానికి గల కారణాలను కలెక్టర్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు.వివిధ డాక్టర్లు ఏ రకమైన లీవ్ లో ఉన్నారో అడిగి తెలుసుకున్నారులీవ్స్ గురించి ముందుగా సూపరింటెండెంట్ కి ఇన్ఫర్మేషన్ ఇచ్చి సాంక్షన్ చేయించుకోవాలని తెలిపారు.విధులకు హాజరుకాని వైద్యులు తనను కలెక్టరేట్లో సాయంత్రం 4 గంటలకు కలవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఔట్ పేషెంట్ విధులను వైద్యులు పకడ్బందీగా నిర్వహించాలని, ఔట్ పేషెంట్ విధుల సమయంలో వైద్యులు తమ ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తున్నట్టు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయడానికి కూడా వెనకాడమని కలెక్టర్ హెచ్చరించారు.ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయరమణ రావు







**పెద్దపల్లి అక్టోబర్ 15 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి పట్టణంలోని ఎం.పి.డి.వో కార్యాలయ ఆవరణలోని నూతనంగా ప్రారంభించిన దూకణ సముదాయాలలో పెద్దపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి సౌజన్యంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.వో అధికారులు, మహిళా స్వశక్తి సంఘాల వారు, మహిళలు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లాలో పత్తి కొనుగోళ్లకు రంగం సిద్ధం

**పెద్దపల్లి, అక్టోబర్ 15 ( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లాలో గల అన్ని జిన్నింగ్ మిల్లులలో 2024 25 వ సంవత్సరంనకు గాను కనీస మద్దతు ధరపై భారత పత్తి సంస్థ వారు పత్తిని కొనుగోలు చేయుటకు సిద్ధంగా ఉన్నారని పెద్దపల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఖరీఫ్ 2024–25 సీజన్ కు గాను సుమారు 51,000 ఎకరాలలో పత్తి పంట సాగైనదని దాదాపు 4,70,000 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని అంచనా కలదు.పత్తి పంట ఈ నెలాఖరు నుంచి మార్కెట్కు తీసుకురావడం ప్రారంభం అవుతుందని తెలిపారు.జిల్లాలో 3 మార్కెట్ల పరిధిలో 4 జిన్నింగ్ మిల్లులు అనగా పెద్దపల్లి మార్కెట్ పరిధిలో రెండు, సుల్తానాబాద్ మార్కెట్ పరిధిలో ఒకటి, మరియు కమాన్పూర్ మార్కెట్ పరిధిలో ఒకటి జిన్నింగ్ మిల్లులు కలవు.జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని జిమ్మింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా నోటిఫై చేయడం జరిగినది. పత్తి కనీస మద్దతు ధర 7521 ఒక క్వింటాల్కి (8% తేమ) నిర్ణయించబడినది. ప్రైవేటుపరంగా పత్తి ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు ప్రభుత్వ రంగ సంస్థ అయిన సిసిఐ వారు కనీస మద్దతు ధరపై పత్తి కొనుగోలు ఏర్పాట్లు చేయుటకు సర్వం సిద్ధంగా ఉన్నారు. సీసీఐ వారు పత్తి యొక్క తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు ఉంటే మాత్రమే పత్తిని కొనుగోలు చేయుదురు. కావున జిల్లాలోని పత్తి రైతులందరూ ఇట్టి విషయాన్ని గమనించి పత్తి యొక్క ధర కనీస మద్దతు ధర కన్నా తక్కువగా ఉన్నప్పుడు తమ పత్తిని ఎనిమిది నుంచి 12% తేమ ఉండేటట్టు చూసినట్లయితే, అట్టి పత్తిని జిల్లాలోని నాలుగు జిన్నింగ్ మిల్లు కేంద్రాల వద్ద సిసిఐ ద్వారా కొనుగోలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు.

# కుక్కల బాబుకు మార్పు స్వచ్ఛంద సంస్థ చేయూత



**ఖమ్మం ఉమ్మడి జిల్లా, ప్రతినిధి, (ది క్రైమ్ న్యూస్):** మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు ఇందిరానగర్ కాలని నివాసి కుక్కల బాబుకు బియ్యం, నిత్యవసర సరుకులు, పండ్లు అందజేశారు. కూరగాయలు అమ్ముకుని జీవనం సాగిస్తున్న కుక్కల బాబు గత రెండు సంవత్సరాలుగా గొంతు క్యాన్సర్‌తో బాధపడు తున్నారు. బాబు భార్య కూడ అనారోగ్యంతో చనిపోవడం వలన కుటుంబ పోషణకు ఆర్థికంగా ఇబ్బంది పడుతూ దాతల సహాయం కోసం ఎదురు చూస్తున్న విషయం తెలుసుకున్న మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మంగళవారం కుక్కల బాబు ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని 25 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జి.వి.రామన్ పుట్టినరోజున ప్రారంభించిన మార్పు స్వచ్ఛంద సంస్థ రెండు వసంతాలు పూర్తి చెసుకుందని, గత రెండు సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. చిన్న సహాయం కూడా ఆపదలో ఉన్నవారికి చాలా ఉపయోగ పడుతుందని, మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి కుక్కల బాబుకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ సభ్యులు జి.వి.రోషన్, ఆదూరి ప్రేమ్ కుమార్, పోన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యా నికేతన్‌లో ఆంబిషన్ డే



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** భారత మాజీ రాష్ట్రపతి, ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఎ పి జె అబ్దుల్ కలాంగారి జయంతిని పురస్కరించుకుని మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో ఆంబిషన్ డే ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తమ తమ భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా వివిధ వేషధారణలో అనగా డాక్టర్, మిలటరీ, ఇంజనీర్, పోలీస్, ఐ ఎ ఎస్ ఆఫీసర్ తదితర వేషధారణలో వచ్చి అందరినీ అలరించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ మన భారత దేశానికి ప్రపంచ వ్యాప్తంగా సైన్స్ రంగంలో గొప్ప పేరు తెచ్చిన అబ్దుల్ కలాం గారు ఎందరికో స్ఫూర్తినిచ్చే వ్యక్తి అని అన్నారు. ఆయన రామేశ్వరం లోని ఒక పేద కుటుంబంలో జన్మించినా కూడా తన కృషి, పట్టుదలతో తను ఎంచుకున్న లక్ష్య సాధనలో ఒక్కొక్క అడుగు వేస్తూ, ఏరోనాటికల్ ఇంజనీరింగ్ చదివి నేడు భారతదేశం గర్వించదగ్గ గొప్ప సైంటిస్ట్ గా ఎదిగి మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా బిరుదు పొందారు. కలలు కనండి – వాటిని సాకారం చేసుకోండి అని ఆయన విద్యార్థులకు ఇచ్చిన సందేశం ఎంతో ప్రభావితం చేసింది. నిద్రపోతే వచ్చేది కల కాదు – నిద్రపోకుండా చేసేదేకలఅని అందుకే విద్యార్థులంతా తమ తమ లక్ష్యాలను నిర్దేశించుకొని, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సలహాలతో వాటిని సాధించే దిశగా అడుగులు వేసి లక్ష్య సాధనలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భూక్యా గీతిక (9 వ తరగతి), అదీబా అంజుమ్, మహిమ (8వ తరగతి)లు తమ ఆంబిషన్ ల గురించి, వాటిని సాధించే ప్రణాళికల గురించి ఇచ్చిన ఉపన్యాసాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, సృజన, స్రవంతి ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల బంద్..



**జమ్మికుంట అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక బంద్ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణంలోని చాణిక్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ–రవీందర్ మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన ఫీజు రీఎంబర్స్మెంట్ పథకాన్ని పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయలేక పోవడం వలన ప్రైవేటు కళాశాల నడపలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజలకు కావలసిన విద్య దృష్టి సారించి విద్యార్థుల ఫీజురీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలనికోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ–రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, శ్రీనివాస్, విజేందర్ రెడ్డి, చిరంజీవి, శివకళాశాలప్రిన్సిపాల్‌వంశీకృష్ణ,అధ్యాపకబృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

# సమిష్టి నిర్ణయాలకు మోడీ పాతర

మరోమారు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మొన్నటి హర్యానా, కాశ్మీర్ ఎన్నికల్లో మాత్రం బిజెపి హర్యానాలో అధికారం నిలబెట్టుకుంది. ఇప్పుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు రాబోతున్నాయి. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి. ఇదే క్రమంలో జమిలి ఎన్నికలపై ప్రధాని మోడీ పట్టుదలగా ఉన్నారు. ఇలా వరుస ఎన్నికలు నిజంగానే దేశానికి మంచిది కాదు. దేశ ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వరుస ఎన్నికలు కేవలం రాజకీయ పార్టీలకు లబ్ది చేకూరుస్తున్నాయే తప్ప ప్రజలకు కాదు. దీనిపై ఆలోచన చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిందే. ఇకపోతే ప్రధాన నిర్ణయాలన్నీ ఏకపక్షంగా తీసుకోవడం సరికాదు. మిత్రపక్షాలతో పాటు, అఖిలపక్షంలో కూడా చర్చించి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. ఇలా ఓ మంచి సంప్రదాయానికి మోడీ శ్రీకారం చుట్టాలి. విపక్షాల అభిప్రాయాలు కూడా స్వీకరించాలి. దేశ ఆర్థికపరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. ధరలు విపరీతంగా పెరుగుతు న్నాయి. ప్రజలు బతకలేని దుర్భర పరిస్థితులు తరుముకు వస్తున్నాయి. అయినా పట్టించుకోవడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరగడం ఘనతగా చాటుకుంటున్నారు. ఇకపోతే ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుంటు న్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించు కోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టిస్తున్నారు. ఇలాంటి సమస్యలపై ఆర్థిక నిపుణులు, విపక్షాలతో చర్చించాలి. దేశం కోసం సమిష్టి నిర్ణయాలు తీసుకుంటే మంచింది. త్వరలోనే మరిన్ని ఎన్ని కలు రాబోతున్నాయి. ఈ క్రమంలో ప్రజలను బోల్తా కొట్టించే మాటలు తప్ప పటిష్టమైన అభివృద్ధి చర్యలు కానరావడం లేదు. పదేపదే కాంగ్రెస్‌ను ఇంకా విమర్శించడం ద్వారా మోడీ తన అసమర్థతను బయట పెట్టుకుంటున్నారు. జిఎస్టీ వాతలు వద్దు బాబోయ్ అంటున్నా మోడీ చెవికెక్కడం లేదు. జిఎస్టీ సామాన్యుల కు మరణశాసనంగా మారింది. దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే సామాన్యులు బతికి బట్టకట్టడం దుర్లభంగా మారనుంది. పెరుగుతున్న ధరలకు తోడు జిఎస్టీ భారాం అంతాఇంతా కాదు. బిజెపిని ప్రజలు నమ్మనంతగా ఇప్పుడు దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. ఆయన పదేళ్ల కాలంలో కార్పోరేట్ కంపెనీలు మరింత బలపడుతున్నాయి. పదేళ్ల క్రితం బిజెపి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయనుకున్న దశలో ..బిజెపి అధికారంలోకి వచ్చినా సమస్యలు మాత్రం మరింతగా చుట్టుముట్టాయి. పదేళ్ల క్రితం అన్ని వస్తువుల ధరలు పోల్చి చూస్తే మనం ఎంతగా పెరిగాయో అర్థం చేసుకోవచ్చు. ధరలపై ప్రభుత్వ నియంత్రణ లేకుండా పోతోంది. ఇకపోతే బలముందన్న ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. మొన్నటి ఎన్నికల్లో కొద్దిమేర ప్రజలు హెచ్చరికలు చేసినా..మోడీ తిరిగి ప్రధాని కావడంతో పాతపద్దతిలోనే ముందుకు సాగుతున్నారు. విపక్షాల వారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. సమస్యలపై చర్చించడం లేదు. కనీసంగా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం లేదు. పూర్తిస్థాయి మెజార్టీ ఉండడం వల్ల నడుచుకున్న తీరుగానే ఇప్పుడు తన పాలనా ధోరణిని కొనసాగిస్తున్నారు. సొంత పార్టీలోనూ మోడీని ఎదరించేవారు లేకపోవడంతో ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.అయితే తనకు తిరుగు లేదన్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు అవకాశం వచ్చిన సమయంలో తడాఖా చూపుతారు. అప్పుడు నష్టపోయేది మాత్రం బిజెపియే. రానున్న ఎన్నికల్లో తాయిలాలు ప్రకటించే బదులు ప్రజలు ఏ రకంగా ఇబ్బందులు పడుతున్నారో గుర్తించి నిర్ణయాలు తీసుకుంటే మంచింది. లేకుంటే నడిస్తే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియంతృత్వ పోకడలు విడనాడ కుంటే వాజ్‌పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఇక భారతదేశ చరిత్రలో రాజకీయ స్థానం ఉండకపోవచ్చు. అంతిమంగా బిజెపిని నమ్మడం అన్నది ఇక భ్రమ కాగలదు. ఇక దిక్కు లేక మళ్లీ ప్రజలు కాంగ్రెస్‌నో లేదా ఇతర మిత్రపక్షాల కూటమికో అధికారం అప్పగిస్తారు. పప్పుముద్దగా రాహుల్‌ను అభివర్ణించినా...భారత్ జోడో యాత్రతో ప్రజల్లో కదలిక తెచ్చారు. అనూహ్యంగా ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్‌ను తీసుకుని రాగలిగారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కూర్చున్నారు. ఈ ప్రమాదాలను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ పోవడం కన్నా ప్రజలను గుర్తించి, వారి సమస్యలను ఆకళింపు చేసుకుని పనిచేయడం నేర్చుకోవాలి. ఇకపోతే ఇప్పుడు మోడీని వ్యతిరేకించే పార్టీల్లో ఐక్యత వస్తోంది. ఇది కాంగ్రెస్‌కు వరం కానుంది. వాజపేయి హయాంలో ఎన్డీఏ నిర్మాణం జరిగినా అప్పుడు రాష్ట్రాల నేతలకు విలువ ఉండేది. కానీ మోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాధి నేతలకు ప్రాధాన్యం దక్కడం లేదు. చంద్రబాబుకు కొద్దో గొప్పో అవకాశం ఇప్పుడు వస్తోంది. గతంలో ఇలాంటి అవకాశం ఎలాగూ లేదు. కూటమినుంచి పార్టీలు తప్పుకుంటే బీజేపీ ఏకాకి కాక తప్పదు. కూలి పోవడానికి కూడా సమయం పట్టదు. అయితే బిజెపిలో నిర్ణయాలు తీసుకుంటున్న మోడీ, అమిత్‌షాలు దీనిని గుర్తించి పాలనా వ్యవహారాల్లో మార్పులకు సిద్దపడాలి.ప్రధాని మోదీ అనుసరిస్తున్న నిరంకుశ నిర్లక్ష్య వైఖరి నుంచి బయటపడాలి. ఎన్‌డిఎ పక్షాలకు విలువ ఇవ్వడం నేర్చుకోవాలి. మోదీ వైఖరి అంటే ఇష్టపడని ఎంపీలు, మంత్రులు బీజేపీలో ఉన్నప్పటికీ వారు ప్రభుత్వాన్ని పడగొట్టుకోవాలని అనుకోవడం లేదు. బీజేపీ సంకీర్ణధర్మాన్ని పాటించి, సమిష్టి నిర్ణయాలకు పెద్దపీట వేయాలి. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న జిఎస్టీ, ధరల వంటి సమస్యలను ఎన్‌డిఎ పక్షాలతో చర్చించాలి. అప్పుడే ప్రజలకు మేలు జరగగలదు.

# నిస్వార్థ సేవకుడు...మన అబ్దుల్ కలాం



### జయంతి సందర్భంగా నివాళి

చెన్నై : నిరాడంబరంగా, నిస్వార్థంగా జీవితం గడపడం అన్నది మహాత్ములకు మాత్రమే సాధ్యం. ఉన్నత పదవుల్లో ఉంటూ అతి సామాన్యంగా జీవితం గడపడం రుషితుల్యులకు మాత్రమే సాధ్యం. అలాంటి వారిలో దివంగత అబ్దుల్ కాలమ్ ఒకరు. ఆయన జీవితం తెరిచిన పుస్తకం. ఎంతో సాదాసీదాగా ప్రజలతో..ప్రజల కోసం జీవించిన మహానుభావుడిగా పేరొందారు. రాష్ట్రపతి పదవిని ఓ సేవకుడిగా భావించి పని చేశారు. పుట్టినప్పుడు ఏమీ లేదని..పోయేప్పుడు ఏమీ ఉండదన్న సత్యం తెలిసిన జ్ఞాని ఆయన. 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా తన సేవలను అందించాడు. భారతరత్న పొందిన రాష్ట్రపతులలో కలామ్ 3వ వారు. ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం 1981లో పద్మ భూషణ్, పద్మ విభూషణ్‌తో సత్కరించింది. 2015 జూలై 27న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ షిల్లాంగ్‌లో ఉపన్యాసం ఇస్తున్నప్పుడు కలామ్ (83) తీవ్ర గుండెపోటుతో కుప్పకూలి మరణించారు. ఎ.పి.జె. అబ్దుల్ కలాం 1931 అక్టోబరు 15 తమిళ నాడులోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తండ్రి జైనులబ్దీన్, పడవ యజమాని. తల్లి ఆషియమ్మ గృహిణి. పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాల కోసం కలామ్ చిన్న వయసులోనే పని చేయడం ప్రారంభించారు. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత, తన తండ్రికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండటానికి వార్తా పత్రికలు పంపిణీ చేసేవారు. పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవ టానికి తపన పడేవాడు. ఎక్కువ సమయం కష్టపడేవాడు. రామనాథపురం స్వార్ట్జ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో తన పాఠశాల విద్య పూర్తి చేశాక, కలామ్ తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో చేరి, 1954లో భౌతికశాస్త్రంలో, మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోనాటికల్ ఇంజినీరింగులో పట్టా పొందారు. కలామ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డివో) వారి ఏరోనాటికల్ డెవెలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరాడు. కలామ్ భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చెయ్యటం ద్వారా తన వృత్తిని ప్రారంభించారు. కానీ డిఆర్‌డివోలో ఉద్యోగం చేయడంతో అతను సంతృప్తి చెందలేదు. తర్వాత భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, ఇస్రో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం తయారీలో పనిచేశాడు. 1980 జులైలో ఈ వాహనం రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా చేర్చింది. 1970, 1990 మధ్య కాలంలో, కలామ్ పిఎస్ఎల్‌వి, ఎస్ఎల్‌వి-÷-ఖిఖ్ఖి ప్రాజెక్టుల అభివృద్ధికి పనిచేశారు. ఈ రెండు ప్రాజెక్టులు విజయవంతం అయ్యాయి. ఎస్ఎల్‌వి రాకెట్ ఉపయోగించి రోహిణి-1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపడం ఇస్రో చరిత్రలో మైలురాయి. 1992 జులై నుంచి 1999 డిసెంబరు వరకు ప్రధానమంత్రి శాస్త్ర సలహాదారుగా, డిఆర్‌డివో ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఇదే సమయంలో జరిపిన పోఖ్రాన్ అణు పరీక్షల్లో కలాం రాజకీయ, సాంకేతిక పాత్ర నిర్వహించారు. ఈ అణు పరీక్షలు భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చాయి. కలామ్ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించడంలోనూ కృషిచేశారు.

# తైవాన్ చుట్టూ చైనా మిలిటరీ విమానాల చక్కర్లు

### ఆందోళన వ్యక్తం చేసిన జపాన్

తైపీ : స్వతంత్ర ద్వీపదేశమైన తైవాన్ చుట్టూ 153 చైనా మిలిటరీ విమానాలు చక్కర్లు కొట్టినట్లుగా తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. మంగళవారం ఉదయం 6 గంటల వరకు తైవాన్‌ను చుట్టుముట్టి న విమానాల వివరాలను రికార్డు చేసినట్లు పేర్కొంది. 25 గంటల వ్యవధిలో చైనా నౌకాదశానికి చెందిన 14 నౌకలను నమోదుచేసినట్లుగా తెలిపింది. ఇది అసమంజసమని, సహేతుకం కాదని, రెచ్చగొట్టే చర్యలా ఉందని రక్షణశాఖ ఉన్నతాధికారులు చైనాపై మండిపడ్డారు. గతంలో ఎప్పుడూ ఇలా ఒకేరోజు యుద్ధ విమానాలతో విన్యాసాలు నిర్వహించలేదన్నారు. కాగా తమ దేశానికి చెందిన యోనాగుని ద్వీపం సమీపంలో చైనా కసరత్తులు చేపట్టడంపై జపాన్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేసింది. చైనా చేపడుతున్న చర్యలను తాము నిశితంగా పరిశీలిస్తున్నామని జపాన్ డిప్యూటీ చీఫ్ కేబినెట్ సెక్రటరీ కజుహికో అయోకి తెలిపారు. ఈ ఘటనపై తాజాగా అమెరికా స్పందించింది. చైనా చేపట్టిన చర్యల వల్ల ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడింది. బీజింగ్ సంయమనంతో వ్యవహరించాలని పేర్కొంది. చైనా సోమవారం తైవాన్ చుట్టూ ఆర్మీ, నేవీ, వాయుసేన, క్షిపణి బలగాలను మోహరించి, భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది. సముద్ర జలాల్లో విమానవాహక నౌకలను రంగంలోకి దించింది. పొరుగుదేశాన్ని దాదాపు అన్నివైపుల నుంచి దిగ్బంధించినట్లుగా రోజంతా కొనసాగించిన యుద్ధ విన్యాసాలను సాయంత్రానికి ముగించినట్లు చైనా సైన్యం పీఎల్ఏ ప్రకటించింది. 'జాయింట్ స్వార్డ్-2024బి' పేరుతో నిర్వహించిన సమీకృత సంయుక్త విన్యాసాల్లో అన్ని విభాగాల శక్తి సామర్థ్యాలను పరీక్షించినట్లు పీఎల్ఏ అధికార ప్రతినిధి, సీనియర్ కెప్టెన్ లీ షీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ భారీ విన్యాసాలను తైవాన్‌కు హెచ్చరికగా అభివర్ణించారు. ఐదు రోజుల క్రితం జరిగిన తైవాన్ జాతీయ దినోత్సవం సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు లై చింగ్ ప్రసంగిస్తూ 'తైవాన్ ఏ దేశానికీ అధీనం కాదు' అని చేసిన వ్యాఖ్యలకు హెచ్చరికగా ఈ చర్యలు చేపట్టినట్లు చైనా సీనియర్ అధికారి పేర్కొన్నారు.

# అర్థరాత్రి ఆటో ఎక్కిన యువతిపై అత్యాచారం

### ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్ : తనపై ఆటో డ్రైవర్ మరొకరు కలిసి అత్యాచారం చేశారని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై ఇద్దరు యువకులు అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులో యువతి పేర్కొంది. అత్యాచారం చేసిన అనంతరం ఆటో డ్రైవర్‌తో పాటు అతడి స్నేహితుడు పారిపోయినట్లు తెలిపింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అత్యాచారానికి పాల్పడిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అయిన ఓ యువతి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కింది. కానీ అదే ఆమె జీవితాన్ని నాశనం చేస్తుందని ఆయువతి ఊహించి ఉండదు. ఆర్సీపురం నుంచి గచ్చిబౌలి వెళ్లేందుకు యువతి ఆటో ఎక్కింది. అయితే యువతిపై కన్నేసిన ఆ ఆటో డ్రైవర్ ఆమెను నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. అతడితో పాటు ఇంకో వ్యక్తి కూడా ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చీకటి ప్రదేశానికి తీసుకువెళ్లి ఆటలో ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. మసీద్ బండ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆపై ఆ ఇద్దరు యువకులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ గటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఎపిని నిలబెట్టేలా సాయం అందాలి

### విబజన సమస్యలపై చిత్తశుద్ది కావాలి


### పోలవరం, అమరావతికి త్వరగా సహకరించాలి

విజయవాడ : ఎన్డీఎలో ఉంటూ ఎంతోకాలంగా బిజెపితో చెలిమిగా ఉంటున్న అనేక పార్టీల్లో ఇప్పుడు అసంతృప్తి రగులుతోంది. దేశంలో పరిస్థితులపై ఎన్డీఎ పక్షాలతో చర్చించే అవకాశం లేదు. చర్చిద్దామని అడిగే ధైర్యం ఆయా పార్టీలు చేయడం లేదు. ఈ పార్టీలన్నీ రేపు ప్రజల ముందు సంజాయిషీ ఇచ్చుకోక తప్పదు. మోడీ వ్యవహార శైలిని గట్టిగా విమర్శిస్తూ సవాల్ విసిరిన పార్టీలు అడ్రస్ లేకుండా పోయాయి. ఎపిలో టిడిపి మళ్లీ ఎన్డీయే కూటమితో జతకట్టి, కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కూటమి నుంచి బయటకు వెళితే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా ఆయా పార్టీల్లో ఉండివుంటుంది. బీజేపీ వైఖరిపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం అవుతున్నా బయటపడడం లేదు. కేంద్రంలో బీజేపీ మూడో పర్యాయం అధికారానికి వచ్చినప్పటి నుంచీ ఆయా పార్టీల్లో అసంతృప్తి రగులుతున్నది. నిజానికి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోదీ తీసుకున్న గొప్ప నిర్ణయాలు ఏమీ లేవు. యూపీఏ పాలనలో చోటుచేసుకున్నాయని చెబుతున్న అవినీతి కుంభకోణాలతో ప్రజలు విసుగెత్తి ఉండటాన్ని గమనించిన మోదీ, అవినీతిపై యుద్ధం ప్రకటిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో పెద్దనోట్లను రద్దు, జీఎస్టీని అమలులోకి తెచ్చారు. ఈ రెండు నిర్ణయాలు దేశ ప్రజలను అగాథంలోకి నెట్టాయి. ఈ దశలో విభజన సమస్యలను పెడచెవిన పెట్టిన కేంద్రం తీరుపై ఎపి నేతలు రగిలిపోయారు. రాజకీయ పార్టీల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాత్రం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ తమకు తీవ్ర అన్యాయం చేసిందని రగిలిపోతున్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేయగా, ఇప్పుడు భారతీయ జనతా పార్టీ అంతకంటే దారుణంగా వ్యవహరిం చిందనీ, నమ్మించి గొంతు కోసిందని విమర్శలు వెల్లువెత్తున్నాయి. నిధుల కేటాయింపులు, నీళ్ల పంపకాల్లో తెలంగాణ ప్రభుత్వం కూడా అసంతృప్తి వ్యక్తంచేసి ఎదురుదాడి చేస్తోంది. తెలంగాణ ప్రజల కోరిక మేరకు రాష్ట్ర విభజనకు పూనుకున్న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, తమను దిక్కులేని వారిని చేసిందన్న ఆవేదన ఏపీ ప్రజలలో ఏర్పడింది. ఆ కారణంగానే నరేంద్ర మోదీ,చంద్రబాబు జంట అధికారంలోకి వస్తే తమకు న్యాయం జరుగుతుందని ఆశలు పెంచుకున్నారు. కానీ అడియాశలు అయ్యాయి. పదేళ్లు గడిచినా ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో కేంద్రం నుంచి రాష్ట్రానికి సహాయం అందడంలేదు. ఏపీకి ప్రత్యేక హోదా లభిస్తే పరిశ్రమలు వచ్చి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజానీకం ఆశించింది. అయితే మోదీ ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్రత్యేక ప్యాకేజీ పేరుతో ఊరించింది. ఇందులో భాగంగా పోలవరం ప్రాజెక్టుకు నాబార్డ్ ద్వారా నిధులు అందించాలన్న నిర్ణయం తీసుకున్నారు. పోలవరం, విశాఖ రైల్వే జోన్, రాజధాని వంటి అంశాలపై మళ్లీ కదలిక వస్తోంది. ఈ ఐదేళ్లలో గణనీయంగా ఆర్థిక సాయం అందితేనే ఎపికి బలం చేకూరుతుంది. అలాగే ఉబయ తెలుగు రాష్ట్రాల్లో అభివృద్దికి అడుగులు పడాలి.

# నేడు శరత్ పౌర్ణిమ పుణ్య తిథి

### అన్నదానం చేస్తే మంచిదని పురాణోక్తి

తిరుమల : హిందూ మతంలో తిథులు, వారాలు, నక్షత్రాలు, రాశులు ఇలా ఒక్కోదానికి ఒక్క ప్రత్యేకత ఉంది. తిథి వార నక్షత్రాల మేరకు నడచుకోవడం సనాతనంగా వస్తోంది. ప్రతి సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుక్ల పక్ష పౌర్ణమిని శరత్ పూర్ణిమగా పేర్కొంటారు. ఈ పూర్ణిమను పలు ప్రాంతాల ప్రజలు పండుగగా చాలా ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ రోజున శ్రీకృష్ణుడు, రాధలతో పాటు శివపార్వతులను పూజించే సంప్రదాయం ఉంది. అంతే కాదు చంద్రుడిని కూడా పుజిస్తారు. శరత్ కాలంలో ఈ రోజున చంద్రుడు 16 కళల్లో ప్రకశిస్తాడని.. చంద్రుని కిరణాలలో అమృతం ఉంటుందని నమ్మకం. ఈ రోజున చేసే పూజకు, స్నానానికి, దానానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. శాస్త్రాల ప్రకారం ఈ రోజున దానధర్మాలు చేయడం ద్వారా లక్ష్మీ దేవి అనుగ్రహాన్ని పొందుతారని న మ్మిక. పంచాంగం ప్రకారం ఆశ్వీయుజ మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి తిథి అక్టోబర్ 16 బుధవారం రాత్రి ప్రారంభమవుతుంది. ఇది మరుసటి రోజు అంటే గురువారం అక్టోబర్ 17 సాయంత్రం 04:53 గంటలకు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో శరత్ పూర్ణిమ పండుగను అక్టోబర్ 16 న మాత్రమే జరుపుకుంటారు. ఆ రోజు సాయంత్రం చంద్రోదయం జరుగుతుంది. శరత్ పూర్ణిమ రోజున అన్న వితరణ చేయడం మంచిదని నమ్మకం. ఈ రోజున అన్నం సంతర్పణ చేయడం వల్ల లక్ష్మీ దేవిని ప్రసన్నం అవుతుందని ఇంట్లో సుఖసంతోషాలు, శ్రేయస్సు లభిస్తాయని నమ్మకం. బియ్యం శ్రేయస్సు, సంపదలకు చిహ్నంగా పరిగణించబడుతుంది. శరత్ పూర్ణిమ రోజున అన్నవితరణ చేయడం వల్ల లక్ష్మీ దేవి ప్రసన్నురాలై ఇంట్లో సంపద పెరుగుతుంది. అంతే కాదు, శరత్ పూర్ణిమ రోజున అన్నవితరణ చేయడం వల్ల మనిషి జీవితంలోని సమస్యలు తొలగిపోయి మంచి ఫలితాలు లభిస్తాయని పురాణోక్తి.



ఆధ్యాత్మికం

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

- విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు
- గంజాయితో పాటు గుడుంబా నివారణకు చర్యలు
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో మాదకద్రవ్యాలను నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలోని విద్యా సంస్థలలో యాంటి డ్రగ్స్ కమిటీల ఏర్పాటు చేయాలని, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాలలో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలుగా మారితే వచ్చే పరిణామాలు, మాదకద్రవ్యాల బానిసత్వం నివారణకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన డి అడిక్షన్ సెంటర్ మొదలగు అంశాలను వివరించాలని, పేరెంట్స్ చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాల పై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి తో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లా లోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా ఆప్కారి శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ అధికారుల పనితీరుపై మండిపడుతున్న ప్రయాణికులు







**సుల్తానాబాద్, అక్టోబర్ 15 ( ది క్రైమ్ న్యూస్):** సుల్తానాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కరువైయ్యాయి. మండల కేంద్రంలో ప్రయాణికుల రవాణా సౌకర్యార్థం బస్టాండ్ నిర్మాణం పూర్తి కాక పోవడం వలన ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు .సుల్తానాబాద్ ప్రాంతాల ప్రజలు గోదావరిఖని, పెద్దపల్లి , హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రయాణాలు చేస్తుంటారు. నియోజకవర్గంలోని దినదినభివృద్ధి చెందుతూ కేంద్రబిందువైన సుల్తానాబాద్ పట్టణంలో ప్రయాణం కోసం నిర్మించబడిన బస్టాండ్‌లో మాత్రం ప్రజలకు కనీసం తాగునీరు, కూర్చునేందుకు బెంచీలు, ఫ్యాన్లు కూడా లేని పరిస్థితి. ఎండలకు ప్రయాణికులు ఉడుకపోతతో అల్లాడి పోతున్నారు. బస్టాండ్ ప్రాంగణంలో ప్రవహించి పందులు, పశువులు సంచరిస్తూ తీవ్రమైన దుర్వాసన రావడంతో ప్రయాణికులు, చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంపై ప్రయాణికులు మండిపడుతున్నారు. అంతేకాకుండా బస్టాండ్ ఆవరణలో ప్రైవేట్ వాహనదారులు ఇష్టం వచ్చినట్లు పార్కింగ్ చేయడంతో బస్సులు తిరిగేందుకు వీలు లేకుండా పోయి డ్రైవర్లు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. సంస్థకు ప్రయాణికులే దేవుళ్లు అంటూ ప్రచారం చేసే అధికారులు బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను మాత్రం పరిష్కరించడం లేదు.

## దేశానికే ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం

- డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంకి ఘన నివాళి
- సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** రామగిరి మండల కేంద్రంలోనీ సెంటనరీ కాలనీ స్థానిక శ్రీపాద భవన్ (ఐఎన్టీయూసీ) లో దివంగత రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి వినమ్ర నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సెంటనరీ కాలనీ టౌన్ అధ్యక్షులు కాటం సత్యం మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. అత్యంత నిరుపేద కుటుంబం నుండి జీవితాన్ని ప్రారంభించి దేశానికి రాష్ట్రపతి అయ్యారని గుర్తు చేశారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మాపో ఆరెల్లి దేవక్క - కొమరయ్య గౌడ్,తాజా మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి, రామగిరి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు కండే పోషం, రామగిరి మండల ప్రచార కన్వీనర్ ముస్త్యాల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మొగిలి నరేష్ యాదవ్, ఈర్ల బానేష్ ,ఈర్ల, రాజేశం, న్యాయవాది సంపత్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు సంఖ్యలో పాల్గొన్నారు.

## బార్ల ను తలపిస్తున్న పర్మిట్ రూములు

- నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాపులు..
- పర్మిట్ రూములలో ఓపెన్ టాయిలెట్లు
- దుర్గంధంతో ఇక్కట్లు పడుతున్న వైన్స్‌ల చుట్టుపక్కల ప్రజలు
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

**జమ్మికుంట అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి వైన్ షాపుల యజమానులు జమ్మికుంట లో ప్రధాన రహదారి పక్కన అంబేద్కర్, గాంధి విగ్రహాల ముంగిల్లో నెలకొల్పి కొనసాగిస్తున్నారు. వైన్ షాపులకు లైసెన్స్ ఇచ్చేముందు వాహనాలు నిలుపడానికి సరిపడా పార్కింగ్ స్థలం ఉండేలా ఏర్పాటు చేసిన తరువాత వైన్ షాపులకు అనుమతి ఇవ్వాలి కాని సంభందిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం. దీనితో వైన్ షాపుల ముందు మందుబాబులు వాహనాలను నిలపడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడి ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. పట్టణములో వైన్ షాపులు నివాస గృహాల మధ్యలో వుండటంతో స్తానిక ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మద్యం సేవించే వారికోసం వైన్ షాపులలో ఏర్పాటు చేసిన పర్మిట్ రూములు పరిశుభ్రత పాటించక దుర్గంధం వస్తుందని పలువురు వాపోతున్నారు. జమ్మికుంట లో ప్రతి వైన్ షాపుల పర్మిట్ రూములు బారులను తలపిస్తున్నాయి. వైన్ షాపుల నిర్వహకులు వారికి ఇష్టం వచ్చినంత విస్తీర్ణంలో జనావాసాల మధ్యలో పర్మిట్ రూములు ఏర్పాటు చేసుకున్నారు. బార్లను తలపించడంతో మందుబాబుల తాకిడి ఎక్కువవుతోంది. మందు బాబులకోసం సిట్టింగ్ రూములలో ఓపెన్ టాయిలెట్లు ఏర్పాటు చేయడంతో సమీపంలోని హెూటళ్లు, బిర్యాని సెంటర్లలో భోజనం చేసే వారు, సమీప గృహాలలో నివసిస్తున్న వారు కంపు బరించలేకపోతున్నారు. రైల్వే స్టేషన్, అంబేద్కర్ కూడలి వద్ద రిక్వెస్ట్ బస్టాప్ సమీపంలో వైన్ షాపులు వుండటంతో సాయంత్రమైతే షాపులవద్ద జాతర సాగినట్లు కనిపిస్తోంది. అటునుండి వెళ్లాలంటే ప్రయాణీకులు మహిళలు, విద్యార్థులు బయపడుతున్నారు. మద్యం ప్రియులు పీకలదాకా తాగి తాగిన మైకంలో రభస చేస్తున్నారు. వారి చేష్టలకు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇంత జరుగుతున్నా సంభందిత ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులకు ప్రతీ నెలా మామూళ్లు (ముడుపులు) తీసుకుంటూ వైన్ షాపుల నిర్వాహకులకు అండగా నిలుస్తునన్నట్లు అరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్సైజ్ శాఖ ఉన్నతస్థాయి అధికారులు విచారణ చేపట్టి నిబంధనలు పాటించని మద్యం షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఐటిఐ అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లో ప్రవేశాలు

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ ఐటిఐ నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్ (ఎటిసి)లో ఆరు కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ / కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్డ్ ట్రైనింగ్ సెంటర్లో పదో తరగతి పూర్తి చేసుకున్న వారికి అత్యాధునిక కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. కోర్సులు, వ్యవధి మరియు ఖాళీల వివరాలు 1. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్(1 సంవత్సరం) - 40. 2. ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్(1 సంవత్సరం) - 40. 3. ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్స్ (1 సంవత్సరం) - 20. 4. బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ ( మెకానికల్) (2 సంవత్సరాలు ) - 24. 5. అడ్వాన్స్డ్ మిషనింగ్ టెక్నీషియన్(2 సంవత్సరాలు ) - 24. 6. మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ (2 సంవత్సరాలు) 24.ప్రవేశం పొందదలిచినవారు. ఆన్లైన్‌లో చేసుకొని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా ప్రభుత్వ ఐటిఐపెద్దపల్లికివచ్చి అడ్మిషన్ పొందగలరని,ఈఅవకాశాన్నిఅభ్యర్థులు సద్వినియోగం చేసుకొవాలని ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లి ప్రిన్సిపాల్ / కన్వీనర్ బుసిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

## బదిలీపై వెళ్లిన విద్యుత్ ఉద్యోగులు



**జమ్మికుంట అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** సాధారణ బదిలీల్లో భాగంగా జమ్మికుంట టౌన్ సెక్షన్ నుండి ఫోర్ మెన్ మారపల్లి సంజీవరావు సీనియర్ సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ దబ్బేట .సంపత్ ,లైన్ ఇన్స్పెక్టర్ చీపతి. కుమారస్వామి లైన్మెన్లు కోడెపాక .ఐలేష్ ,లింగాల. కనకయ్య, మచ్చగిరి. సుదర్శన్, అసిస్టెంట్ లైన్మెన్లు దొడ్డే భాస్కర్ కోడం రాధాకృష్ణ చల్లా మహేందర్ రెడ్డి గుత్తి సంపత్, మిడుదుల. శ్రీనివాస్ వీరిని జమ్మికుంట టౌన్ ఏ ఈ సురేష్ చారి రిలీవ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కంపెనీ ఉత్తర విద్యుత్ కంపెనీ ఉపాధ్యక్షులు అంబాల. వెంకటేశ్వర్లు 327 హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు విజ్జిగిరి. అంజయ్య, లైన్ ఇన్స్పెక్టర్ రాచపల్లి .రాజయ్య, రామంచ. సమ్మయ్య ,సాంబయ్య, అసిస్టెంట్ లైన్మెన్లు గంగారపు. రాజయ్య ,సుగుణాకర్ ,బాకీ సతీష్, పాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌలిక వసతుల పనులు త్వరగా పూర్తి చేయాలి

- నవంబర్ 15 నాటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలి
- నవంబర్ చివరి నాటికి రామగుండంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అలాట్మెంట్ చేయాలి
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో చందపల్లి, రాంపల్లి కాలని లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అవసరమైన మౌలిక వసతుల (త్రాగు నీరు, విద్యుత్, డ్రైనేజీ) కల్పనకు డి.ఎం.ఎఫ్.టి ద్వారా నిధులు మంజూరు చేసామని, ఈ పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేసి లబ్ధిదారులు గృహప్రవేశం చేసే విధంగా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సరం లబ్ధిదారులు కొత్త గృహాలలో జరుపుకునేలా చూడాలని కలెక్టర్ పెద్దపల్లి కమిషనర్ ను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా నవంబర్ 15 నాటికి రాంపల్లి, చందనపల్లి కాలనీలకు త్రాగునీటి సరఫరా జరగాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం నగరంలో 580 డబుల్ బెడ్ రూమ్ ల నిర్మాణం పూర్తయిందని, పెండింగ్ ఉన్న 90 ఇండ్ల చివరి పనులు నవంబర్ నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నవంబర్ చివరి నాటికి లబ్ధిదారులకు ఇండ్ల అలాట్మెంట్ పూర్తి కావాలని అన్నారు. ఓదెల, శ్రీరాంపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులకు విద్యుత్ సరఫరా మొదలగు వసతుల కల్పనకు ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ ఈఈ ఆర్ బీ ను ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డబుల్ రూమ్ ఇండ్ల నోడల్ అధికారి ఈఈ పంచాయతీ రాజ్, ఈఈ పబ్లిక్ హెల్త్, ఈఈ ఆర్ బీ భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్య

**సంతబొమ్మాళి,అక్టోబర్15, (ది క్రైమ్ న్యూస్):** మలగాం పంచాయతీ కుమందానివాని పేటకు చెందిన డెక్కల రాజు భార్య దుర్గమ్మ తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి చంపింది. ఆపై తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. కుమందాని వాని పేటకు చెందిన డెక్కల రాజు రోజూ శ్రీకాకుళం లో పని చేస్తూ ఇంటికి వస్తూ ఉంటారు. రోజూ మాదిరిగానే ఈరోజు తెల్లవారుజామున రాజు ఇంటికి వచ్చి భార్య దుర్గమ్మను తలుపు తీయమని అడిగితే.. ఆమె తలుపు తీయలేదు. దీంతో ఆయనకు అనుమానం వచ్చి దుర్గమ్మ తల్లి గొర్జింగి ఆదెమ్మకు విషయం చెబితే.. ఆమె వచ్చి తలుపు తీసి చూసేసరికి దుర్గమ్మ పిల్లలు బాలాజీ (10) రిషి (8) విగత జీవులుగా పడి ఉన్నారు. స్థానిక వి.ఆర్. ఒ.ఫిర్యాదు మేరకు టెక్కలి సి. ఐ.వ చ్చి ఆత్మహత్యకు ప్రయత్నించిన దుర్గమ్మను టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పోలీసులు మానసిక ఒత్తిడికి గురికావద్దు

## - ఎలాంటి సమస్యలు ఉన్నా మా దృష్టికి తీసుకొని రండి.: ఎస్పి రోహిత్ రాజ్







**ఉమ్మడి ఖమ్మం జిల్లా. బ్యూరో,(ది క్రైమ్ న్యూస్):** పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు సిబ్బంది చిన్న చిన్న కారణాలు, సమస్యలతో మానసిక ఒత్తిడికి గురికావద్దని, తమకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కాన్ఫరెన్స్ ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ కోరారు. ఇటీవల జిల్లాలో జరిగిన సంఘటనలు తనను ఎంతో బాధ పెట్టాయని ,క్షణికావేశానికి లోనయ్యి తమ కుటుంబాల గురించి కూడా ఆలోచించకుండా ప్రాణాలు తీసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు. తమకు కేటాయించిన విధులను నిజాయితీతో సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తులు, వరదల సమయంలో విధులు,,మావోయిస్టుల కార్యకలాపాలను అరికట్టడం, గంజాయి అక్రమ రవాణాను నివారించడం లాంటి విధులను సమర్థవంతంగా నిర్వహించడంలో జిల్లా పోలీసులకు మంచి పేరు ఉందని గుర్తుచేశారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ, మంచి నడవడికతో ప్రజలకు సేవలు అందిస్తూ బాధ్యతగల పోలీస్ అధికారిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు.అనంతరం కాన్ఫరెన్స్ ద్వారా కొంతమంది తమ సమస్యలను జిల్లా ఎస్పీ తెలుసు కున్నారు.వాటి పరిష్కారానికి సత్వరమే కృషి చేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు. ఇకపై ప్రతి గురువారం పోలీసు అధికారులు, సిబ్బంది తమ సమస్యల పరిష్కారానికై నేరుగా తనను సంప్రదించవచ్చు అన్నారు

# ఆర్జీ-త్రీ అద్దె వాహన టెండర్లలో గోల్‌మాల్

## - అధికారుల చేతివాటంతో నిర్వాసితులకు తీవ్ర అన్యాయం
## - సీఅండ్ ఎండీకి, విజిలెన్స్‌కు బాధితుల ఫిర్యాదు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్):** ఆర్జీ-త్రీ డివిజన్ పరిధిలో సింగరేణి అద్దె వాహన టెండర్లలో గోల్‌మాల్ జరుగుతోందని భూనిర్వాసితులైన బాధితులు పొన్నం బాలక్రిష్ణ, మేడగోని నరెందర్‌లు మంగళవారం సెంటినరీకాలనీలో విలేకరులతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతగా భూనిర్వాసితులకు ఉపాధి కల్పనలో భాగంగా అద్దె వాహనాలు ఏర్పాటు చేసుకునుటకు అవకాశం కల్పించిందని దీనిని పారదర్శకంగా అమలు చేసి నిర్వాసితులకు టెండర్ నిర్వహణ ద్వారా వాహనాలు పెట్టుకునే అవకాశం కల్పించాల్సిన బాధ్యత స్థానిక డివిజన్ అధికారులపై ఉందన్నారు. కానీ ఆర్జీ-త్రీ డివిజన్ పరిధిలో జీఎం సుధాకర్‌రావు పర్చేజ్ అధికారి ఈమని నాగేశ్వర్‌రావులు భూనిర్వాసితుల వాహనాల టెండర్లలో చేతివాటం ప్రదర్శిస్తున్నారని, దాంతో అర్హులను అనర్హులుగా, అనర్హులను అర్హులుగా చిత్రీకరించి నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేస్తూ తద్వారా ఒక్కో వాహన టెండర్ అనర్హులకు కేటాయించే క్రమంలో సుమారు రూ. లక్ష వరకు వసూలు చేస్తూ అవకతవకలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందులో భాగంగా ఎంక్వయిరీ నం. ఆర్.311700398 ద్వారా తేది: 16-02-2018 తేదీన తీసిన లక్కీ డ్రాలో తమ బంధువులు రెండు అద్దె వాహనాలకు ఎంపికయ్యారని, అట్టి డ్రా విజేతల టోకెన్ నం. 601, 626లుగా తెలిపారు. కాగా టెండర్ నిబంధనల ప్రకారం ఒక నిర్వాసిత కుటుంబంలో లక్కీ డ్రా ద్వారా ఎన్ని వాహనాలు పెట్టుటకు ఎంపికయినా ఒకరికి మాత్రమే అవకాశం కల్పిస్తామని, గతంలో మా కుటుంబ సభ్యులకు సంబంధించి ఇప్పటికే అద్దె వాహనాలు నడుస్తున్నందున మాకు అద్దె వాహనం పెట్టుటకు అనుమతించలేదు. కానీ ఎంక్వయిరీ నం. ఆర్.312000055 ద్వారా తేది: 12-052020 లో టోకెన్ నం. 229 ద్వారా విజేతగా నిలిచి వాహనం ఇప్పటి వరకు కొనసాగుతుండగా అదే కుటుంబానికి చెందిన మరో వ్యక్తికి ఎంక్వయిరీ నం. ఆర్.312400058 ద్వారా తేది: 27-05-2024 రోజున తీసిన డ్రా ద్వారా టోకెన్ నం. 128కు వాహనం నడుపుకునుటకు అవకాశం కల్పిస్తూ ఎల్.వో జారీ చేశారు. అట్టి వాహనాన్ని ఓసీపీ-వన్ సీహెచ్‌పీకి కేటాయించగా నెలన్నర రోజుల నుండి నడుస్తున్నది. ఇదే విషయంగా మేము గతంలో అనేక సార్లు ఆర్జీ-త్రీ జీఎం ని, పర్చేజ్ అధికారి ని కలిసి తమ తండ్రి ల్యాండ్ లూజర్‌గా ఉన్నప్పటికీ వాహనాల కోసం దరఖాస్తు చేసుకున్న అన్నదమ్ములమైన మేము వేర్వేరు కుటుంబ సభ్యులమని మాకు పెళ్లిల్లయి వేరుగా బ్రతుకుతున్నాం కాబట్టి మాకు వాహనం పెట్టుకునే అవకాశం కల్పించాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా నిబంధనలు అనుమతించవు అని తిరస్కరించారని తెలిపారు. ప్రస్తుతం ఆర్జీ-త్రీ అధికారులు చేతివాటంతో పై ఎంక్వయిరీ నంబర్ ద్వారా ఒకే కుటంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు వారి తండ్రి ల్యాండ్ లూజర్‌గా ఉన్న భూమిపై అవకాశం కల్పించారు. అందుకు పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారాయి అని ఆరోపించారు. గతంలో కూడా ఇదేవిధంగా వాహనాలు కేటాయించడానికి ప్రయత్నించగా విషయం బయటకు పొక్కడంతో ఎల్‌వోలు రద్దు చేశారు. భూనిర్వాసిత అద్దె వాహనాల టెండర్లలో పెద్ద ఎత్తున గోల్‌మాల్ జరుగుతున్నది. విషయం బయటకు వస్తే వాటిని రద్దు చేయడం లేదంటే యదావిధిగా అక్రమంగా టెండర్లు కొనసాగించడం జరుగుతున్నదని ఆరోపిస్తూ భూనిర్వాసిత అద్దె టెండర్లలో జరుగుతున్న అవినీతి, అధికారుల చేతివాటంపై సమగ్ర విచారణ జరిపి వారిపై కఠిన చర్యలు చేపట్టి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని సింగరేణి సీఅండ్ ఎండీతో పాటు డైరెక్టర్ పా (చీఫ్ విజిలెన్స్ అధికారి)కి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

## బిల్ కలెక్టర్ పై వచ్చిన ఫిర్యాదు మేరకు నేడు విచారణ

**ముత్తారం.అక్టోబర్.15.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం ఖమ్మంపల్లి జిపి బిల్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎ.మనోజ్‌కుమార్‌విధులపట్లనిర్లక్ష్యంవహిస్తూ,అక్రమాలకు పాల్పడుతున్నాడని అదే గ్రామానికి చెందిన బొల్లంపల్లి సంతోష్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో నేడు విచారణ చేపట్టనున్నట్లు మండల పంచాయతీ అధికారి తెలిపారు.

## తిరుపతి జిల్లాలో నేడు విద్యాసంస్థలకు సెలవు

**తిరుపతి,అక్టోబర్15, (ది క్రైమ్ న్యూస్):**తుఫాను కారణంగా తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు బుధవారం సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వాతావరణ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు జూనియర్ కళాశాలలకు బుధవారం సెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

## జీవో నెంబర్ 24ను కొట్టేసిన ఎపి హైకోర్టు




**అమరావతి,అక్టోబర్15(ది క్రైమ్ న్యూస్):** ప్రైవేట్ అన్ ఎయిడెడ్ విద్యా సంస్థలలో ఒకటో తరగతిలో 25 శాతం విద్యార్థులకు రిజర్వేషన్ ఇవ్వాలంటూ జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. అమ్మఒడి ఇస్తుండటంతో ఒకటో తరగతిలో 25 శాతం వరకు పిల్లలను చేర్చుకోవాలని 2023-24 సంవత్సరంలో జీవో నెంబర్ 24ను గత ప్రభుత్వం జారీ చేసింది. 2022-23 సంవత్సరంలో ఈ ఆదేశాలపై జారీ చేసిన మెమోను కోర్టులో విద్యా సంస్థలు సవాల్ చేశాయి. కోర్టులో విచారణ జరుగుతుండగానే 2023-24 సంవత్సరంలో ఒకటో తరగతిలో 25 శాతం మంది పిల్లలను ప్రభుత్వం సూచించిన వారిని చేర్చుకోవాలని జీవో జారీ అయ్యింది. ఈ జోవోను సవాల్ చేయడంతో అప్పట్లో అడ్మిషన్లు అన్నీ తుది తీర్పుకు లోబడి ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరుగగా... జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 24ను కొట్టివేస్తూ న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చింది. ఈ జోవో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా హక్కు చట్టానికి పూర్తి భిన్నంగా ఉందని తీర్పులో పేర్కొంది. జీవో నెంబర్ 24 అన్ని చట్టాలను కూడా ఉల్లంఘించే విధంగా ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అయితే జగన్ ప్రభుత్వం అనాలోచిత చర్యలతో 15 వేల మంది విద్యార్థుల భవితవ్యం అయోమయంలో పడిందన్నారు. వీరిని కొనసాగించాలా లేదా అనే అంశంపై గందరగోళం నెలకొంది. రెండు సంవత్సరాలు చదువు చెప్పినందుకు ఫీజు ఎవరిస్తారని విద్యా సంస్థలు అడుగుతున్న పరిస్థితి.

# పల్లెపండగ కార్యక్రమంలో ప్రధాని ఫోటో మిస్

## అధికారుల తీరుపై పవన్ మండిపాటు



**అమరావతి,అక్టోబర్15, (ది క్రైమ్ న్యూస్):** కేంద్ర నిధులతో చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమానికి సంబంధించిన సైన్ బోర్డులు, ప్లెక్సీలు, హోర్డింగ్ లలో ప్రధాని మోదీ ఫోటో లేకపోవడంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్లెక్సీలు వాల్ పెయింట్లపై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయని విషయం ఉప ముఖ్యమంత్రి ఖజీలిజీని ఐజీ÷ూజీని దృష్టికి వచ్చింది. ప్లలె పండుగ వారోత్సవాలకు సంబంధించిన ప్రతి ప్లెక్సీ, వాల్ పెయింట్, సిటిజన్ నాలెడ్జ్ బోర్డులపైన కచ్చితంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నం, పంచాయతీరాజ్ శాఖ లోగో, ఉపాధి హామీ పథకం లోగో ఉండేలా చూడగలరు. ఖచ్చితంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్యక్రమాల్లో ఈ ప్రోటోకాల్ పాటించాలి. అలాగే సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికార యంత్రాంగం ఈ విషయంలో పర్యవేక్షణ చేయాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు' అంటూ స్వయంగా పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన హోర్డింగ్స్, వాల్ పోస్టర్స్ రెడీ చేసేటప్పుడు అధికారులు ఒకటికి నాలుగైదు సార్లు చెక్ చేసుకుంటూ ఉంటారు. యాడ్ రెడీ అయ్యాక సంబంధిత శాఖ కమిషనర్ లేదా డైరెక్టర్ ఓకే చేశాక మాత్రమే దాన్ని రిలీజ్ చేస్తారు. అలాంటిది ఇంత ముఖ్యమైన హోర్డింగ్స్ రిలీజ్ చేసేటప్పుడు ఏకంగా ప్రధాని మోదీ ఫోటో పెట్టకపోవడం అనేది పెద్ద విషయమే. ఇది పొరపాటుగా జరిగిందా లేక ఉద్దేశపూర్వకంగానే మోదీ ఫోటో లేపేసారా అనేది తెలియాల్సి ఉంది. పొరబాటున జరిగిన విషయమైతే పవన్ కళ్యాణ్ బహిరంగంగా ఈ విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం లేదనే వాదన కూడా వినిపిస్తోంది.

# నూతన ఆవిష్కరణలతో యువత ఉన్నత శిఖరాలను అందుకోవాలి

## - విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన డాక్టర్ విజయ



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మారుతున్న కాలానికి అనుగుణంగా యువత కొత్తకొత్త ఆవిష్కరణలను సమాజానికి పరిచయం చేయాలని ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు విజయ అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్దపల్లిలోని రంగంపల్లిలో గల ద ఫుడ్ ప్రాజెక్ట్ కాఫెటేరియాలో పదిరోజుల ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన సుల్తానాబాద్ కెజిబివి విద్యార్థులకు మంగళవారం పదవవార్డు కౌన్సిలర్ గాదె మాధవితో కలిసి సర్టిఫికేట్ల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రస్తుత పరిస్తితుల్లో స్వయం ఉపాధిని మించిన ఆదాయ మార్గం మరోటి లేదన్నారు. అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలతో పాటు మరింత నైపుణ్యాన్ని అలవరుచుకోవాల్ని కోరారు. అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ శిక్షకురాలు అఖిల మాట్లాడుతూ, ఈరోజుల్లో కస్టమైజ్ కేకులకు చాలా డిమాండ్ ఉందని, కేక్ లేకుండా వేడుక లేదని తెలిపారు. నాణ్యమైన కేకుల తయారీ పట్ల అవగాహన పెంచుకున్నట్లయితే మంచి ఆదాయం సమకూరుతుందన్నారు. స్వయం ఉపాధిలో మహిళలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ అందించినట్లు అఖిల తెలిపారు. హైద్రాబాదు వంటి నగరాల్లో ఇదే శిక్షణకు రూ.40వేల వరకు ఫీజు ఉంటుందన్నారు. అనంతరం కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కెజిబివి వొకేషనల్ ట్రైనర్ పల్లవి, విద్యార్థులు సాయి నిఖిత, అశ్రిత, అక్షయ, స్వాతి, రోషిణి, స్పందన, తదితరులు పాల్గొన్నారు.

## లక్కారం గ్రామ మున్నూరు కాపు సంఘం ఎన్నిక



**ముత్తారం.అక్టోబర్.15.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం లక్కారం గ్రామ మున్నూరు కాపు కులస్తులంతా మంగళవారం రోజున కుల సంఘంను ఎన్నిక చేశారు. అధ్యక్షునిగా గుమ్మడి రాజయ్య, ఉపాధ్యక్షునిగా సిరంగి రమేష్, కోశాధికారిగా బర్ల సంతోష్, ప్రధాన కార్యదర్శిగా కొప్పుల మల్లయ్య, సహాయ కార్యదర్శిగా గోపిశెట్టి వేణు,కార్యదర్శిగా సాతిని రాజేశ్వరీ, సభ్యులుగా బర్ల సదన్, గుమ్మడి శ్రీనులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిని కులస్తులంతా సన్మానించారు.

# కరెంట్ షాక్‌తో గొర్రె మృతి



**ముత్తారం.అక్టోబర్.15.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం కాకర్లపల్లి గ్రామస్తుడైన మీరాల సతీష్‌కు చెందిన గొర్రె మంగళవారం రోజున కరెంట్ షాక్ తో మృతి చెందింది.ముత్తారం మండలంలోని రామకృష్ణాపూర్ (ఇప్పలపల్లి) గ్రామ శివారులో మేతకు వెళ్లగా ఒక్కసారిగా విద్యుదాఘాతంతో గొర్రె అక్కడిక్కడే మృతి చెందింది. గొర్రె విలువ సుమారు రూ.20 వేలు ఉంటుందని నష్ట పరిహారం అందించి తనను ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు.

## ముందస్తు పనులపై ఓడేడులో గ్రామ సభ



**ముత్తారం.అక్టోబర్.15.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో వచ్చే సంవత్సరం చేపట్టాల్సిన ఇజిఎస్ పనులకు సంబంధించి గ్రామ సభను ఎంపీడీవో సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఎంపీడీవో సురేష్ పాల్గొని వచ్చే సంవత్సరం ఇజిఎస్ కింద గ్రామంలో చేపట్టాల్సిన పనులు గుర్తించడం,ప్రణాళికలు సిద్ధం చేయడంపై సూచనలు చేశారు.ఈ గ్రామ సభలో గ్రామ కార్యదర్శి సంధ్య,ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా భారతిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ధర్మారం, అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని విద్యాభారతి ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2008-09వ బ్యాచ్ కు చెందిన 10వ తరగతి విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలోకరస్పాండెంట్ గోనెలక్ష్మీనారాయణ,గన్నుసత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ

- చెరువులు కుంటలు అన్యాకాంతం కాకుండా ప్రత్యేక చర్యలు.
- చెరువులు కుంటలు ఆక్రమణకు పాల్పడితే వదిలేది లేదు.
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు








**పెద్దపల్లి అక్టోబర్ 15 ( ది క్రైమ్ న్యూస్ ):** మత్స్యకారుల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో 100% సబ్సిడీపై చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న చేప పిల్లలను సుల్తానాబాద్ లోని పెద్ద చెరువులో మత్స్య సహకార సంఘం ఆధ్వర్యంలో వదిలారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులు అభివృద్ధి చెందాలని గొప్ప సంకల్పంతో 100 % సబ్సిడీపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని చెరువులలో చేప పిల్లల పెంపకాన్ని చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. చెరువులు కుంటలు అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకే దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను తీసుకువచ్చి ఆక్రమణకు గురైన చెరువులు కుంటలను పరిరక్షిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కావాలని రాద్ధాంతం చేస్తున్నారని గతంలో ఉన్న ఆ ప్రభుత్వమే అన్యాక్రాంతం చెరువు కుంటలను కాపాడాలని జీవో జారీ చేశారని ప్రస్తుతం మొసలి కన్నీరు కారుస్తున్నారని ప్రజలు అన్నీ గమనిస్తున్నారని పేర్కొన్నారు. చెరువులు కుంటల ద్వారా గొలుసు కట్టుతో పంటలు సమృద్ధిగా పండే విధంగా చెరువు కుంటల నీరు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మూసి నది ప్రక్షాళన చేపడుతుంటే రాజకీయం చేస్తున్నారని మూసి ప్రక్కన నివసిస్తున్న ప్రజలకు అంటూ వ్యాధులు ప్రబలకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ లను అందించి అధికారులచే వారిని సురక్షితంగా డబుల్ బెడ్ రూమ్ కు 25వేల రూపాయలు ఇచ్చి మరి తరలిస్తున్నారని పేర్కొన్నారు. కొందరు గొలుసు కట్టు కాలువలను ఆక్రమించుకున్నారని వారిని ఎట్టి పరిస్థితిలో వదిలేది లేదని ఎంతటి వారైనా ఉపేక్షించబోమన్నారు. హైదరాబాద్ లో 25 వందల ఇండ్లకు ఒకటో రెండో ఇండ్లు కోల్పోయిన వారు ఉన్నారని వారిని సైతం త్వరలోనే ఆదుకుంటామని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రైతుకు రైతుబంధు ఇచ్చిన దాఖలాలు లేవని ముఖ్యమంత్రి అధికారం చేపట్టిన సంవత్సరంలోపే రెండు లక్షల రుణమాఫీ చేసి తిరిగి రుణం అందించారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐదున్నర లక్షల మంది రైతులకు రుణమాఫీ వివిధ కారణాల చేత కాలేదని అధికారులు సమగ్ర విచారణ చేపడుతున్నారని ఇప్పటికే నాలుగు లక్షల మంది రైతులను గుర్తించారని త్వరలోనే వారికి రుణమాఫీ చేసి ఆదుకుంటామన్నారు.ఈ సందర్భంగా మచ్చ పారిశ్రామిక సహకార సంఘ భవనానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా తక్షణమే తహసిల్దార్ కు 5 గుంటల స్థలం కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఎమ్మెల్యేను మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, మత్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నరసయ్య, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సుల్తానాబాద్ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపల ప్రకాష్ రావు,అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్,అబ్బాయి గౌడ్,చిలుక సతీష్, కిషోర్ మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, మచ్చ సహకార సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# నేటీ నుండి సింగరేణి కంపెనీ స్థాయి రెస్క్యూ పోటీలు ప్రారంభం






**యైటింక్లయిన్ కాలనీ. (క్రైమ్ న్యూస్):** స్థానిక సింగరేణి మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో నేడు రేపు రెండు రోజుల పాటు 53వ సింగరేణి కంపనీ స్థాయి గనుల రెస్క్యూ పోటిలు నిర్వహిస్తున్నట్లు సింగరేణి కార్పొరేట్ సేఫ్టీ జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, రామగుండం రెండవ డివిజన్ జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ, రెస్క్యూ విభాగం జనరల్ మేనేజర్ కె.శ్రీనివాసరెడ్డి లు తెలిపారు. మంగళవారం స్థానిక రెస్క్యూ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కంపనీ స్థాయి రెస్క్యూ పోటీల వివరాలను వారు వివరించారు. ఈ నెల 16,17 తేదిలలో నిర్వహించనున్న 53వ కంపనీ స్థాయి గనుల రెస్క్యూ పోటిల్లో సింగరేణి వ్యాప్తంగా 6 టీములు పాల్గొంటాయని, అందులో రామగుండం డివిజన్.1 ఒక టీము, రామగుండం డివిజన్.2,3, ఎఎల్పీ కలిసి ఒక టీము, శ్రీరాంపూర్ డివిజన్ ఒక టీము, బెల్లంపల్లి, మందమర్రి డివిజన్లు కలిపి ఒక టీము, భూపాలపల్లి ఒక టీము, కొత్తగూడెం, ఎల్లందు, మణుగూరు డివిజన్లు కలిపి ఒక టీము గా పాల్గొంటాయని తెలిపారు. అలాగే ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిలో 16 మందిని ఎంపిక చేసి డిసెంబర్ 15 నుండి 20వ తేది వరకు బిసిసిఐ ధన్ బాద్ లో జరుగే జాతీయ స్థాయి రెస్క్యూ పోటిల్లో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ పోటిలకు ముఖ్య అతిథులుగా సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) (పా) జి వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్, డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఏం.సావర్కర్, డిఏంఎస్, డిడిఎంఎస్ అధికారులు పాల్గొంటారని, అలాగే కార్పోరేట్ స్థాయి జనరల్ మేనేజర్లు, యునియాన్ల ప్రతినిధులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఇక ఈ పోటిలకు డిఎంఎస్ అధికారులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారినీ తెలిపారు. ప్రథమ చికిత్స, డ్రిల్ మరియు కవాతు, రెస్క్యూ రిలే ఈవెంట్, స్టాటుటరీ మరియు థియరీలలో పోటీలు నిర్వహించడం జరుగుతాయని, టిమ్ సభ్యులకు ఈపోటిలు జీడికె 7 ఎల్ఇపి భూగర్భ గనిలో, మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో జరుగుతాయని వారు వివరించారు. అనంతరం వారు మైన్స్ రెస్క్యూ స్టేషన్ లో జరిగే పోటిల ఏర్పాట్లను పరిశీలించి, ఆహ్వానితులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉండే విధంగా చూడాలని సంబంధిత అధికారులకు వారు తగు సూచనలు చేశారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో వకీల్ పల్లి ప్రాజెక్ట్ అధికారి ఏ.నెహ్రూ, డిజిఎం (పర్సనెల్) అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావ్, డిజిఎం వర్క్ షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురలీకృష్ణ, డిజిఎం ధనుంజయ, డిజిఎం ఎస్ఏంటిసి విజయ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, మేనేజర్ ఐటి నారాయణ, డీజీఎం డివైపిఎం వేణుగోపాల్, ఫారెస్ట్ అధికారి నవిన్ కుమార్, రెస్క్యూ ఇన్స్ట్రక్టర్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్

**ముత్తారం.అక్టోబర్.15.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన కోట సతీష్ ఇటీవల పురుగుల మందు సేవించి మృతి చెందగా వారి కుటుంబాన్ని మరియు కోట శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. అదేవిధంగా హరిపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు అడ్డూరు లింగయ్య తల్లి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ లింగయ్య ను మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్ రావు,మాజీ ఎంపీపీ అత్తే చంద్ర మౌళి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్,ఎఎంసి డైరెక్టర్ పప్పు చంద్రమౌళి, బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి తిత్తుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు గాదం శ్రీనివాస్,నాంసాని సమ్మయ్య, గిరి వీరేందర్, తదితరులున్నారు.



# నూతన టీచర్లకు కౌన్సెలింగ్ ద్వారా పోస్టింగ్స్

- నూతన టీచర్లకు పోస్టింగ్ పత్రాలను అందజేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలోని డీఎస్సీ పరీక్ష ద్వారా ఎంపికైన 73 మంది నూతన టీచర్లకు పోస్టింగ్స్ కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నూతన టీచర్లకు పోస్టింగ్ పత్రాలను శ్రీనివాస్ కు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ డీఎస్సీ పరీక్ష ద్వారా నూతనంగా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్, వ్యాయామ ఉపాధ్యాయులకు రాష్ట్ర ముఖ్యమంత్రి అక్టోబర్ 9న నియామక పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు.సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఎంపికైన 73 మంది నూతన టీచర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి పోస్టింగ్ కేటాయించడం జరిగిందని, వీరు అక్టోబర్ 16న కేటాయించబడిన పాఠశాలలో జాయింట్ కావాల్సిందిగా కలెక్టర్ సూచించారు. జడ్పీ సీఈవో సమక్షంలో పోస్టింగ్స్ కేటాయించామని అన్నారు. మన జిల్లాలో స్కూల్ అసిస్టెంట్ పోస్టుల కింద 6 బయలాజికల్ సైన్స్, 3 తెలుగు, 5 హిందీ, 1 ఉర్దూ, 2 పీ.డి, 15 సోషల్, 3 ఇంగ్లీష్, 2 ఫిజికల్ సైన్స్, 7 మ్యాక్స్, 1 ఉర్దూ మీడియం సోషల్, 1 పీఈటీ, లాంగ్వేజ్ పండిట్ల కింద 3 తెలుగు, 2 హిందీ, సెకండ్ గ్రేట్ టీచర్లుగా 13 తెలుగు, 3 ఊర్దూ, 6 స్పెషలైజేషన్ కింద పోస్టింగ్లు ఇచ్చామని వీరికి కేటాయించిన పాఠశాలల్లో రిపోర్ట్ చేసి జాయిన్ కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీకొని ఇద్దరు యువకులు మృతి





**చర్ల, (ది క్రైమ్ న్యూస్):** ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన చర్ల, వెంకటాపురం ప్రధాన రహదారి పై సుబ్బంపేట గ్రామ శివారులో జరిగింది.వీరు ఎదిరగుట్టల దగ్గరకు వెళ్ళి చర్ల వస్తుండగా మరోవాహనాన్ని తప్పించబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనగా ఇద్దరు యువకులు చింతలపూడి రేవంత్ రాజ్ (15) యంబడి మురలీకృష్ణ(15) అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు ఎస్ కే యాకూబ్ (15) కు తీవ్ర గాయాలయ్యాయి.వీరంతా చర్ల రాహుల్ విజ్ఞాన్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న చర్ల సీఐ రాజు వర్మ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

## పలు కీలక నిర్ణయాలపై చర్చ

**అమరావతి,అక్టోబర్15, (ది క్రైమ్ న్యూస్):** చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తూ వస్తుంది. ఆ క్రమంలో దీపావళి పండగ వేళ.. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతుంది. అందుకోసం బుధవారం అంటే.. అక్టోబర్ 16వ తేదీ ఉదయం సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలపై చర్చించి.. ఓ నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది. వరదప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై నిర్ణయించే అవకాశముందని సమాచారం. అలాగే చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి ఓ నిర్ణయం తీసుకోనుంది. ఇక 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 పోస్టుల భర్తీ ప్రతిపాదనపై ఈ కేబినెట్ భేటీలో చర్చించనుంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ చేసేందుకు పలు ప్రతిపాదనకు రానున్నాయి. వాటిపై చర్చించి.. కేబినెట్ ఓ నిర్ణయం తీసుకోనుంది. దేవాలయాల పాలక మండలిలో 15 నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపై చర్చించి ఓ కీలక నిర్ణయం తీసుకోనుంది. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై ఈ సందర్భంగా చర్చించనుంది. దేవాలయాల్లో చైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామకానికి పచ్చ జెండా ఊపే అవకాశముందని తెలుస్తుంది. రాష్ట్రంలో స్వర్ణకారుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఈ క్యాబినెట్‌లో ఆమోదముద్ర పడనుంది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ జిఓలు ఉండే ఐనీతిస.జూ.ఐనీల.తిని వెబ్‌సైట్‌ను తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయించింది. వైసీపీ హయాంలో అప్ లోడ్ చేయకుండా మాన్యువల్‌గా జారీ చేసిన జీవోలను సైతం జీవో ఐఆర్ సైట్లో అప్ లోడ్ చేయాలని ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది. వైసీపీ హయాంలో రహస్యంగా ఇచ్చిన జీవోలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచేందుకు సైట్‌లో ప్రత్యేక బటన్ తీసుకు రావాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రమ జీవోలు, అడ్డగోలు నిర్ణయాలను ప్రజల ముందు ఉంచాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇక యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ద్వారా వచ్చే కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు స్పెషల్, ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానాలు ఏర్పాటు చేసేందుకు ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనుందని తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుపై కేబినెట్‌లో చర్చించి ఆమోదించే అవకాశం ఉంది. అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి పలు కీలక నిర్ణయాలకు సవరణలు చేయనుంది. వరదలు వచ్చిన ప్రాంతంలో తనకా... స్టాంపు డ్యూటీ మాఫీ తదితర అంశాలపై ఈ కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనుంది. నూతన ప్రభుత్వం రూపొందించిన పాలసీలపై ఈ కేబినెట్‌లో చర్చించి.. వాటికి సైతం ఆమోద ముద్ర వేసే అవకాశముందని సమాచారం.

# పంజాబ్‌లో నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక

**న్యూఢిల్లీ, అక్టోబర్15,(ది క్రైమ్ న్యూస్):** మహారాష్ట్ర, జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను మంగళవారంనాడు ప్రకటించిన ఎన్నికల కమిషన్ ఇదే సమయంలో పంజాబ్ లోని నాలుగు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ నిర్వహించి, నవంబర్ 23న ఫలితాలను ప్రకటిస్తామని తెలిపింది. మహారాష్ట్ర, జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజున ప్రకటించనున్నారు. పంజాబ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న నాలుగు అసెంబ్లీ స్థానాల్లో డేరాబాబా నానక్, చబ్బేవాల్, గిదడ్బాహ, బర్నాలా నియోజవర్గాలు ఉన్నాయి. సుఖ్జిందర్ సింగ్ రాంధ్వా రాజీనామాతో డేరాబాబా నానక్‌లోనూ, డాక్టర్ రాజ్ కుమార్ రాజీనామాతో చబ్బేవాల్ నియోజకవర్గంలోనూ, అమరిందర్ సింగ్ రజా వారింగ్ రాజీనామాతో గిదడ్బాహలోనూ, గుర్మీత్ సింగ్ మీత్ హయర్ రాజీనామాతో బర్నాలాలోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి.

# నేడు బిఆర్‌ఎస్ పార్టీ కీలక భేటీ

**హైదరాబాద్, అక్టోబర్15, (ది క్రైమ్ న్యూస్):** ఈ నెల 16న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కీలక సమావేశం జరగనుంది. జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం కానున్నారు. హైడ్రా, మూసీ సుందరీకరణపై చర్చించే అవకాశం ఉంది. ఈ సందర్భంగా హైడ్రా, మూసీ సుందరీకరణ విషయంలో బీఆర్ఎస్ పార్టీ తమ కార్యాచరణను ప్రకటించే అవకాశం ఉంది. ఇక మూసీ సుందరీకరణ పేరిట వేల కోట్లు దొబ్బేందుకు యత్నిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నిప్పులు చెరుగుతున్న విషయం తెలిసిందే. ఢిల్లీకి మూటలు పంపేందుకు మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలను బలి చేస్తారా..? అంటూ రేవంత్ సర్కార్‌ను బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తూనే ఉంది. అంబర్‌పేట, హైదర్షాకోట్, కొత్తపేట వంటి ప్రాంతాల్లో బీఆర్ఎస్ నేతలు పర్యటించి, మూసీ బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. హైడ్రా, మూసీ బాధితులు వందల సంఖ్యలో తెలంగాణ భవన్‌కు చేరుకుని తమ గోడును వెల్లబోసుకున్నారు.



# జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తు వేయాలి

## - రాజన్న సిరిసిల్ల ఎస్పీని కలిసిన టి డబ్ల్యూ జె ఎఫ్ సభ్యులు



**జమ్మికుంట అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీసులు పెట్టిన అక్రమ కేసును తొలగించి, జైల్లో వున్న అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు,మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు రాజన్న సిరిసిల్ల సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్, జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా వారు అదనపు కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్‌కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసం హరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు పెట్టడం సహించరానిదని అన్నారు. యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని, అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె బాపురావు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, మహబూబ్నగర్ కార్యదర్శి గోపాల్, వేములవాడ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్, కార్యదర్శి, నరేందర్, నాయకులు సురేందర్, బిక్షపతి, తోట శేఖర్, చింతల శ్రీనివాస్, షరీఫ్, సత్యం, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకట్ ఫౌండేషన్ అధినేత జన్మదిన వేడుకలు




**కరీంనగర్ ప్రతినిధి, అక్టోబర్ 15 ( క్రైమ్ న్యూస్ ):** కరీంనగర్ పట్టణంలో వెంకట్ ఫౌండేషన్ అధినేత గంపా వెంకట్ జన్మదిన వేడుకలు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంపా వెంకట్ మాట్లాడుతూ తనకు, ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ పౌండర్ అధినేత గురూజీ గంపా నాగేశ్వర్ రావ్ తో ఎన్నో ఎల్లనుండి ఉన్న బంధాన్ని గుర్తు చేసుకున్నారు. వెంకట్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించే యూత్ ఎంపవర్మెంట్ ప్రోగ్రాంనీ ఎల్లప్పుడూ ఇంపాక్ట్ ద్వారానే నిర్వహిస్తున్నామని వారు గుర్తు చేసుకున్నారు. తనకు శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజినల్ ప్రెసిడెంట్ కుతాడి తిరుపతి హాజరై మాట్లాడుతూ గంపా వెంకట్ లాంటి మహానుభావులు ఉండటం ఎంతో మందికి ఆదర్శమని అన్నారు.వెంకట్ ఫౌండేషన్ ద్వారా ఎన్నో రకాల సేవలు వారు నిర్వహిస్తున్నారని తెలిపారు.అనాథ పిల్లల కోసం ఏర్పాటు చేసిన బాలాగోకులం ద్వారా ఎంతో మంది పిల్లలు తమ తమ జీవితంలో వారు పూర్తిగా స్థిరపడేవరకు ఆశ్రమం కలిగిస్తున్నారని అన్నారు. ఇంపాక్ట్ ద్వారా ప్రతీ సంవత్సరం మెగా ఇంపాక్ట్ ప్రోగ్రాం కరీంనగర్‌లో నిర్వహించి యువత కు ఎంపవర్మెంట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రతీ సంవత్సరం రక్తదానం నిర్వహించి ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నా మంచిమనసున్న మహనీయులు వెంకట్ అని అన్నారు. వివిధ పాఠశాలలో, కళాశాలల్లో పండ్ల తోటలు పెంచి ఎన్విరాన్మెంట్ పరిశుభ్రత కు కృషి చేస్తున్నారని, ఎస్ఎస్సీలో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మానం కార్యక్రమాలు నిర్వహిస్తు అందరిని ప్రోత్సాహిస్తున్నారని తెలిపారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో రకాల సేవకార్యక్రమాలు నిర్వహిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న గొప్ప వ్యక్తి కరీంనగర్ పట్టణకేంద్రంలో ఐసీఐ రీజినల్ ప్రెసిడెంట్, టీమ్ తో వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం మాకెంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ రీజినల్ డైరెక్టర్స్ ఆవుల సుధాకర్, జాహ్నవి, గొట్టిముక్కుల రవీందర్, నారిసేల్ మేడం, ఐసీఐ లక్యం క్లబ్ ప్రెసిడెంట్స్ అంజయ్య దాసరి, ఇజ్జగిరి శ్రీనివాస్, సౌమ్య, దూస శ్రీనివాస్, ఇంపాక్ట్ ట్రైనర్స్ రాజమణి, ముత్యాల రమేష్, బిజిలి రాకేష్, సంతోష్, స్వర్ణ, రవీకుమార్, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ మల్లగళ్ళ నగేష్, స్వర్ణతో పాటు ఇతర ఇంపాక్ట్ సభ్యులు, వెంకట్ ఫౌండేషన్ సభ్యులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

# 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బాబు సమావేశం

## మద్యం, ఇసుక వ్యవహారాల్లో తలదూర్చకుండా కట్టడి

## ప్రభుత్వ కార్యక్రమాలపై దిశా నిర్దేశం



**అమరావతి,అక్టోబర్15(ది క్రైమ్ న్యూస్):** తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈనెల 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న సీఎం.. పార్టీ బలోపేతం, సభ్యత్వం, ప్రభుత్వ విధానాలపై చర్చించనున్నారు. మద్యం, ఇసుక వ్యవహారాలలో ఎమ్మెల్యేల జోక్యం చేసుకోవడంపై కూడా ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం.అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీపరంగా ఎమ్మెల్యేలతో తొలిసారిగా చంద్రబాబు భేటీ అవుతున్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశర చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. ఈ క్రమంలో సమావేశానికి సంబంధించి ఎజెండాను పార్టీ కేంద్ర కార్యాలయం తయారు చేస్తోంది. కొంతమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాలలో చేస్తున్న దందాలపై కూడా సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇవ్వనున్న ట్లు తెలుస్తోంది. మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు... దరఖాస్తుల దాఖలు దశలోనే పలువురు ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే. మద్యం దుకాణాల కోసం లక్ష దరఖాస్తులు వస్తాయని, తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని మొదట అంచనా వేశారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యంతో మొదట్లో చాలా స్వల్ప సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిపై ఎక్సైజ్ శాఖలోనూ ఆందోళన వ్యక్తమైంది. జిల్లాల వారీగా జరుగుతున్న దందాలు, నాయకులు ఎలా జోక్యం చేసుకుంటున్న తీరును సూటిగానే వివరించింది. దీనిపై సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకుని, దరఖాస్తులను అడ్డుకుంటున్న వారికి వ్యక్తిగతంగా ఫోన్లు చేసి గట్టిగా హెచ్చరించింది. నేరుగా సీఎం కార్యాలయం నుంచి హెచ్చరికలు రావడంతో ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గారు. మరోవైపు ఎక్సైజ్ శాఖ కూడా దరఖాస్తుదారులకు ఆన్‌లైన్‌లో ఎక్కువ వెసులుబాటు కల్పించింది. సమాచారం కోసం ఎక్సైజ్ ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలేకుండా మొత్తం వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టింది. దీంతో దరఖాస్తుల సంఖ్య క్రమక్రమం పెరిగింది. మరోవైపు కొత్త మద్యం షాపుల వ్యవహారంలో తలదూర్చవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఇదివరకే హెచ్చరించారు. ప్రభుత్వం పారదర్శకంగా కొత్త షాపులను ఏర్పాటు చేస్తోంది. వాటికి ఎవరైనా దరఖాస్తు చేయవచ్చు. వారిని నియంత్రించడానికి, ఒత్తిడి తేవడానికి ఏ ఎమ్మెల్యే ప్రయత్నించినా ఊరుకొనేది లేదు. వ్యాపారాలు చేసుకొనే హక్కు అందరికీ ఉంది. ఎవరూ అడ్డుకోవద్దు. రాజకీయ పరిపాలన అంటే ప్రతిదానిలో తలదూర్చడం కాదు. ప్రజలకు మంచిచేసే పాలన. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్రయత్నం చేయవద్దని ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

# ఐసీఐసీఐ బ్యాంక్‌లో మోసంపై సీఐడీ విచారణ

## ఖాతాదారులకు నగదు ఇచ్చివేస్తున్న బ్యాంక్

**విజయవాడ,అక్టోబర్15(ది క్రైమ్ న్యూస్):** బెజవాడ ఐసీఐసీఐ బ్యాంక్‌లో సీఐడీ విచారణ ముగిసింది. బ్యాంక్ మేనేజర్ నుంచి సీఐడీ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసింది. బ్యాంక్ మాజీ ఉద్యోగులు నరేష్, గోల్డ్ కౌన్సిలర్ మహేష్, నరసరావు పేట బ్రాంచ్ మాజీ ఉద్యోగి కరుణాకర్‌పై సీఐడీ కేసు నమోదు చేసింది. ఖాతాదారుల దగ్గర నుంచి వసూలు చేసిన కోట్ల రూపాయలతో ఫైనాన్స్ సంస్థ, ట్రేడింగ్ సంస్థలను ఏర్పాటు చేసి పెట్టుబడి పెట్టినట్టు సీఐడీ గుర్తించింది. గతంలో మేనేజర్‌గా పనిచేసిన నరేశ్ ఖాతాదారులను మోసం చేశాడని బ్యాంక్ ఉన్నతాధికారులు నిర్ధారించారు. అతను పనిచేసిన కాలంలో వివిధ శాఖల్లో కలిపి మొత్తం 72 మంది ఖాతాదారుల నుంచి రూ.28 కోట్లు కాజేసినట్లు గుర్తించారు.స్కాంలో పాత్రధారులుగా ఉన్న ప్రభు శేఖర్, అజిత్ సింగ్ సహా మరికొందరి పాత్రపై సీఐడీ ఆధారాలు సేకరిస్తోంది. చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంక్ స్కాంకి బెజవాడలో లింకులపై సీఐడీ ఫోకస్ పెట్టగా.. స్కాంలో బ్యాంక్ మాజీ ఉద్యోగి నరేష్‌కు ప్రభుశేఖర్ సహకరించినట్టు గుర్తించారు. నరేష్ ఆర్థిక సాయంతో ప్రభుశేఖర్ నరజ్గ÷నాన్స్ కంపెనీ ఏర్పాటు చేసినట్టు గుర్తించారు. ఈ సంస్థ ద్వారా ఆర్థిక లావాదేవీలు భారీగా చేసినట్టు సీఐడీ అధికారులు తెలుసుకున్నారు. దీంతో పాటు అక్లాస్ అనే సంస్థకు కూడా పెట్టుబడి పెట్టినట్టు ఆధారాలు సేకరిస్తున్నారు. స్కాంలో కీలక పాత్ర పోషించిన నరసరావు పేట బ్రాంచ్ మాజీ ఉద్యోగి కరుణాకర్, స్టానికుడైన రాజేష్ వివరాలను సేకరిస్తున్నారు. ప్రభుశేఖర్‌ను వారం క్రితం ఒక కేసులో హైద్రాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించినట్టు సీఐడీ గుర్తించింది. బెజవాడలో పలువురు కస్టమర్ల నుంచి ఇదే విధంగా చేసినట్టు గుర్తించింది. ఖాతాదారుల నుంచి సీఐడీ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. మరోవైపు ఏపీలోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ భారతీనగర్ ఐసీఐసీఐ బ్రాంచ్‌లలో మోసపోయిన ఖాతాదారులకు ఊరటలభించింది. బాధితఖాతాదారులకుఅధికారులునగదునువెనక్కిఇచ్చేపక్రియను ప్రారంభించారు.




# వర్షాలపై అధికారులతో డోలా సమీక్ష

**ఒంగోలు,అక్టోబర్15, (ది క్రైమ్ న్యూస్):** ప్రకాశం జిల్లాలో కురుస్తున్న వర్షాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈరోజు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్ అన్సా రియాతో, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యపాన నిషేధంపై మాట తప్పి నాసిరకం మద్యంతో గత ముఖ్యమంత్రి జగన్ ప్రజల ప్రాణాలు తీశారు. జె బ్రాండ్ మద్యం తాగి గత 5 ఏళ్ళలో 20 ? 40 ఏళ్ల వయసున్న వేలాది మంది చనిపోయారు, ఈ పాపం జగన్ దే. నాసిరకం మద్యం తాగి పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో వారం రోజుల వ్యవధిలో 20 మందికి పైగా చనిపోయారు. మద్యం మాఫియాతో పేదల ఒళ్లు, ఇల్లు గుల్ల చేసి జగన్ రెడ్డి, వైసీపీ నేతలు కోట్లు కొల్లగొట్టారు. మా ప్రభుత్వానికి ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యం, తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తాం అని మంత్రి అన్నారు.

# ఎపిలో మద్యం పాలసీ ఖరారు

## నేటి నుంచే కొత్త పాలసీ అమలు

## డిజిటల్ పేమెంట్లకు అనుమతి



**అమరావతి,అక్టోబర్15(ది క్రైమ్ న్యూస్):**ఏపీలో నూతన మద్యం పాలసీ తేదీ ఖరారైంది. ఈనెల 16 నుంచి అంటే గురువారం నుంచే రాష్ట్రంలో నూతన మద్యం పాలసీ అమలులోకి రానుంది. ప్రతి మద్యం దుకాణంలోనూ డిజిటల్ పేమెంట్స్ జరిగేలా నిర్ణయం తీసుకుంది సర్కార్. గత ప్రభుత్వ హయాంలో డిజిటల్ పేమెంట్లకు గండిపడగా.. కూటమి ప్రభుత్వం మాత్రం డిజిటల్ పేమెంట్లు అందుబాటులోకి తీసుకుని వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి డిజిటర్ పేమెంట్లు గణనీయంగా పెరిగాయి. జూన్ నుంచి ప్రతినెలా 9 శాతం పెరిగాయి. డిజిటల్ పేమెంట్ పద్ధతిని అవలంభించడం ద్వారా మద్యం అమ్మకాల్లో పారదర్శకత పెరిగింది. దీని ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ మొత్తంలో ఆదాయం లభించనుంది. రాష్ట్ర పరిపాలనకు ఆ నిధులు ఉపయోగపడనున్నాయి. ఇకపై రాష్ట్ర వ్యప్తంగా అన్ని లిక్కర్ షాపుల్లోనూ నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేయనుంది ప్రభుత్వం. అన్ని షాపుల్లోనూ ప్రీమియం బ్రాండ్స్ అందుబాటులోకి రానున్నాయి. మరోవైపు మద్యం టెండర్ల పక్రియ పారదర్శకంగా జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ప్రతి మద్యం దుకాణంలోనూ ఆన్‌లైన్ పేమెంట్స్ అందుబాటులోకి వచ్చాయి. లాటరీ పక్రియ విజయవంతం అయ్యింది. అలాగే టెండర్ల కోసం విదేశాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3396 మద్యం దుకాణాలకు గాను 89882 దరఖాస్తులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో నూతన మద్యం పాలసీ అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఏపీలోని 3,396 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించగా.. రికార్డుస్థాయిలో 89,882 అప్లికేషన్లు వచ్చినట్లు ఆయన చెప్పారు. ఒక్కో షాపునకు సగటున 25 మంది దరఖాస్తు చేశారని మంత్రి కొల్లు వెల్లడించారు. దీని ద్వారా ఏపీ ప్రభుత్వానికి రూ.1,798 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. సోమవారం లాటరీ నిర్వహించి మద్యం షాపులు కేటాయింటినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఈనెల 16 నుంచి నూతన మద్యం పాలసీ ద్వారా విక్రయాలు జరగనున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుల స్వీకరణ, మద్యం షాపుల కేటాయింపు సజావుగా జరిగింది. ఇకపై ఏపీలో మద్యం విక్రయాల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు. ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు మాత్రమే లిక్కర్ అమ్మకాలు జరుగుతాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. కొత్త బ్రాండ్స్‌ను టెండర్ కమిటీ ద్వారా ఫైనల్ చేసి తీసుకుంటాం. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది. వైసీపీ హయాంలో ఇసుక, మద్యం విచ్చలవిడిగా అమ్మి జగన్ సొమ్ము చేసుకున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలు పాటించకుండా ఇసుక తవ్వకాలు చేయడం వల్ల అనేక కేసులు నమోదు అయ్యాయి. అసలు జగన్ సర్కార్‌లో ఎంత ఇసుక తీశారో, ఎంత మేర విక్రయాలు జరిగాయో లెక్కలే లేవు. వైసీపీ చేసిన ఇలాంటి పనుల వల్ల ప్రజలపై భారం పడింది. తాజాగా ఏపీలో108 ఇసుక రీచ్‌లు గుర్తించాం. ఈనెల 16న 40 రీచ్‌లను ఓపెన్ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నాం. రాబోయే రెండు నెలల్లోపే ఉచిత ఇసుక అందుబాటులోకి వస్తుందని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

# జూలురుపాడు మండల పరిధిలో చిరుత సంచారం

## ఆందోళనలో సూరారం గ్రామ శివారు జనం

**భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్15(ది క్రైమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓ చిరుతపులి కలకలం సృష్టిస్తోంది. జూలురుపాడు మండల పరిధిలోని సూరారం గ్రామ శివారులో చిరుత సంచారం చేస్తోందని రైతులు తెలిపారు. ఓ రైతు మిర్చి పంట వద్ద కుక్కను కాపలా ఉంచాడు. ఆ కుక్కపై చిరుత దాడి చేసి చంపింది. అనంతరం కుక్కను సమీప అడవుల్లోకి లాక్కెల్లింది చిరుత. చిరుత సంచారాన్ని రైతులు అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్ఆర్‌వో ప్రసాద రావు తన సిబ్బందితో చిరుత సంచరిస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. చిరుత పాదముద్రలను గుర్తించారు. చిరుత సంచారం నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. జూలురుపాడు మండలంతో పాటు ఏన్కూర్, తల్లాడ మండల ప్రాంత ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. చిరుత జాడ కనిపిస్తే తక్షణమే సమాచారం అందించాని అధికారులు చెప్పారు. రాత్రి సమయాల్లో పొలాలకు వెళ్లే రైతులు కర్రలు తప్పనిసరిగా తీసుకెళ్లాలని, గుంపులు గుంపులుగా ఉండాలని అధికారులు సూచించారు.

# నవంబర్ 13న వయనాడ్ ఉప ఎన్నిక



**న్యూఢిల్లీ,అక్టోబర్15(ది క్రైమ్ న్యూస్):** లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ రాజీనామా నేపథ్యంలో వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 13వ తేదీన ఈ లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికను నిర్వహించనున్నట్లు సీఈసీ వెల్లడించింది. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్ మంగళవారం న్యూఢిల్లీలో ప్రకటించారు. అదే సమయంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని అసెంబ్లీ, లోక్‌సభ ఉప ఎన్నికల షెడ్యూల్‌ను సైతం ఆయన విడుదల చేశారు. ఆ క్రమంలో నవంబర్ 13వ తేదీన వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. రాహుల్ రాజీనామా నేపథ్యంలో ఆయన సోదరి ప్రియాంక అక్కడి నుంచి పోటీ చేస్తారని పార్టీ ఇప్పటికే ప్రకటించింది.

# బుద్ధి మార్చుకోని కెనడా ప్రభుత్వం

## భారత్‌పై ఆంక్షలకు వెనకాడమంటూ ప్రేలాపనలు

**న్యూఢిల్లీ, అక్టోబర్15,(ది క్రైమ్ న్యూస్):** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య జరిగిన దగ్గరినుంచి భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతోన్న కెనడా.. తన బుద్ధి మార్చుకోవడం లేదు. ఇప్పుడు ఏకంగా భారత్‌పై ఆంక్షలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు. నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామంటూ రెచ్చగొట్టేలా స్పందించారు. నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మను చేర్చడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ భగ్గుమన్నాయి. దీనిపై తాజాగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో న్యూదిల్లీపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తునకు భారత్ సహకరించడం లేదని ఆరోపించారు. అయితే, కెనడా ఆరోపణలు న్యూదిల్లీ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఎలాంటి సాక్ష్యాలు ఇవ్వకుండా ఒట్టావా నిరాధార ఆరోపణలు చేస్తోందని మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా కెనడా ప్రభుత్వం మన రాయబారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, పెద్దఎత్తున బురద జల్లే ప్రయత్నం చేస్తోందని తీవ్ర పదజాలంతో ఆక్షేపించింది. తాజా పరిణామాల నేపథ్యంలో సంజయ్‌కుమార్ వర్మను, మరికొందరు అధికారుల్ని అక్కడినుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలని కూడా నిర్ణయం తీసుకుంది. వారు ఈనెల 19వ తేదీ రాత్రి 11.59 గంటల్లోగా భారత్‌ను వీడి వెళ్లాలని గడువు విధించింది. ప్రతిగా కెనడా సైతం ఆరుగురు భారత దౌత్యాధికారుల్ని బహిష్కరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇది ఇంతటితో ఆగలేదు. ఈసారి గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరును తెరపైకి తెచ్చింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడా భూభాగంపై పని చేస్తున్నారంటూ తీవ్రంగా ఆరోపించింది. తాజాగా ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ ఆంక్షల ప్రస్తావన తెచ్చారు. మరోవైపు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తో భారత ఏజెంట్లకు సంబంధాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడాలో పని చేస్తున్నారంటూ ఆరోపించింది. 'కెనడాలో ఉన్న భారత ఏజెంట్లు ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి పని చేస్తున్నాయి' అని ఆరోపించింది. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన దర్యాప్తు పురోగతి వివరాలను రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు సోమవారం రాత్రి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఏజెంట్లు తమ భూభాగంపై హత్యలు, హింసాత్మక కార్యకలాపాలకు (బ।సతినీబీబ ఇ౹సతిపతినిజీ జీఇ౹బితిలతిబా) పాల్పడుతున్నారంటూ ఆరోపించారు. కెనడాలోని దక్షిణాసియా కమూనిటీని ముఖ్యంగా ప్రో ఖలిస్థానీలను భారత ఏజెంట్లు లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నేర కార్యకలాపాల్లో బిష్ణోయ్ గ్రూప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఈ గ్యాంగ్‌కు భారత ప్రభుత్వ ఏజెంట్లతో సంబంధాలు ఉన్నట్లు తాము విశ్వసిస్తున్నామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ ఆరోపణలకు ఒట్టావా ఎలాంటి ఆధారాలను చూపకపోవడం గమనార్హం.


# తైవాన్ చుట్టూ చైనా మిలిటరీ విమానాల చక్కర్లు

### ఆందోళన వ్యక్తం చేసిన జపాన్

**తైపీ, అక్టోబర్15, (ది క్రైమ్ న్యూస్):** స్వతంత్ర ద్వీపదేశమైన తైవాన్ చుట్టూ 153 చైనా మిలిటరీ విమానాలు చక్కర్లు కొట్టినట్లుగా తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. మంగళవారం ఉదయం 6 గంటల వరకు తైవాన్‌ను చుట్టుముట్టి న విమానాల వివరాలను రికార్డు చేసినట్లు పేర్కొంది. 25 గంటల వ్యవధిలో చైనా నౌకాదళానికి చెందిన 14 నౌకలను నమోదుచేసినట్లుగా తెలిపింది. ఇది అసమంజసమని, సహేతుకం కాదని, రెచ్చగొట్టే చర్యలా ఉందని రక్షణశాఖ ఉన్నతాధికారులు చైనాపై మండిపడ్డారు. గతంలో ఎప్పుడూ ఇలా ఒకేరోజు యుద్ధ విమానాలతో విన్యాసాలు నిర్వహిం చలేదన్నారు. కాగా తమ దేశానికి చెందిన యోనాగుని ద్వీపం సమీపంలో చైనా కసరత్తులు చేపట్టడంపై జపాన్ ప్రభుత్వం ఆందోళన వ్యక్తంచేసింది. చైనా చేపడుతున్న చర్యలను తాము నిశితంగా పరిశీలిస్తున్నామని జపాన్ డిప్యూటీ చీఫ్ కేబినెట్ సెక్రటరీ కజుహికో అయోకి తెలిపారు. ఈ ఘటనపై తాజాగా అమెరికా స్పందించింది. చైనా చేపట్టిన చర్యల వల్ల ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడింది. బీజింగ్ సంయమనంతో వ్యవహరించాలని పేర్కొంది. చైనా సోమవారం తైవాన్ చుట్టూ ఆర్మీ, నేవీ, వాయుసేన, క్షిపణి బలగాలను మోహరించి, భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది. సముద్ర జలాల్లో విమానవాహక నౌకలను రంగంలోకి దించింది. పొరుగుదేశాన్ని దాదాపు అన్నివైపుల నుంచి దిగ్బంధించినట్లుగా రోజంతా కొనసాగించిన యుద్ధ విన్యాసాలను సాయంత్రానికి ముగించినట్లు చైనా సైన్యం పీఎల్‌ఏ ప్రకటించింది. 'జాయింట్ స్వార్డ్-2024బి' పేరుతో నిర్వహించిన సమీకృత సంయుక్త విన్యాసాల్లో అన్ని విభాగాల శక్తి సామర్థ్యాలను పరీక్షించినట్లు పీఎల్‌ఏ అధికార ప్రతినిధి, సీనియర్ కెప్టెన్ లీ షీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ భారీ విన్యాసాలను తైవాన్‌కు హెచ్చరికగా అభివర్ణించారు. ఐదు రోజుల క్రితం జరిగిన తైవాన్ జాతీయ దినోత్సవం సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు లై చింగ్ ప్రసంగిస్తూ 'తైవాన్ ఏ దేశానికీ అధీనం కాదు' అని చేసిన వ్యాఖ్యలకు హెచ్చరికగా ఈ చర్యలు చేపట్టినట్లు చైనా సీనియర్ అధికారి పేర్కొన్నారు.

# అర్ధరాత్రి ఆటో ఎక్కిన యువతిపై అత్యాచారం

### ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తనపై ఆటో డ్రైవర్ మరొకరు కలిసి అత్యాచారం చేశారని ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనపై ఇద్దరు యువకులు అత్యాచారం చేసినట్లు ఫిర్యాదులో యువతి పేర్కొంది. అత్యాచారం చేసిన అనంతరం ఆటో డ్రైవర్‌తో పాటు అతడి స్నేహితుడు పారిపోయినట్లు తెలిపింది. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి అత్యాచారానికి పాల్పడిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. యువతిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని అయిన ఓ యువతి విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు ఆటో ఎక్కింది. కానీ అదే ఆమె జీవితాన్ని నాశనం చేస్తుందని ఆయువతి ఊహించి ఉండదు. ఆర్సీపురం నుంచి గచ్చిబౌలి వెళ్లేందుకు యువతి ఆటో ఎక్కింది. అయితే యువతిపై కన్నేసిన ఆ ఆటో డ్రైవర్ ఆమెను నిర్మానుష్య ప్రాంతంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. అతడితో పాటు ఇంకో వ్యక్తి కూడా ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చీకటి ప్రదేశానికి తీసుకువెళ్లి ఆటలో ఇద్దరు యువకులు అత్యాచారం చేశారు. మసీద్ బండ పరిధిలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆపై ఆ ఇద్దరు యువకులు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ గటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డున పడ్డ ఆడబిడ్డకు లూలూ ఛైర్మన్ అండ

## ఆర్థిక సాయం అందించి ఆదుకున్న యూసుఫ్ అలీ

**తిరువనంతపురం, అక్టోబర్15, (ది క్రైమ్ న్యూస్):** ఆసరా కోల్పోయి ఇద్దరు పిల్లలతో ఎటు వెళ్లాలో తెలియక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఒక కేరళ మహిళకు బిలియనీర్ లూలూ గ్రూప్ ఛైర్మన్ ఆపన్నహస్తం అందించారు. ఆమె అప్పుకట్టి, మరో పది లక్షల రూపాయలు ఇచ్చి ఆదుకున్నారు. ఆయనే లులు గ్రూప్ ఛైర్మన్ ఎంఏ యూసుఫ్ అలీ. ఈ వ్యాపారవేత్త చూపిన ఉదారతపై నెట్టింట ప్రశంసల వర్షం కురుస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. కేరళలోని నార్త్ పరవూర్‌కు చెందిన సంధ్య అనే మహిళ, ఆమె భర్త ఇంటి నిర్మాణం కోసం ఒక ప్రైవేటు సంస్థలో రుణం తీసుకున్నారు. 2019లో రూ.4 లక్షల అప్పు చేశారు. అయితే రెండేళ్ల తర్వాత పిల్లల్ని భార్యను వదిలేసి ఆ భర్త వెళ్లిపోయాడు. దాంతో ఆ అప్పు భారం మొత్తం ఆమెపై పడింది. వడ్డీలు పెరిగి రూ.8 లక్షలైంది. ఆ మొత్తం చెల్లించాలంటూ ఆమెకు నాలుగుసార్లు వార్నింగ్ ఇచ్చామని సదరు సంస్థ వెల్లడించింది.తర్వాత చట్టపరమైనచర్యలు ప్రారంభించింది. బతుకుదెరువు కోసం ఒక దుస్తుల దుకాణంలో పనిచేస్తోన్న ఆమె.. ఇటీవల పనిలోకి వెళ్లిన తర్వాత రుణం ఇచ్చిన సంస్థ ఆ ఇంటిని స్వాధీనం చేసుకుంది. ఆ విషయం తెలిసిన ఆమె..తన సామాన్లు తీసుకుంటామని అభ్యర్థించినా వారు అంగీకరించలేదు. దాంతో వారు కట్టుబట్టలతో రోడ్డుపై నిలబడాల్సి వచ్చింది. ఈ వ్యవహారం స్థానికుల్లో ఆగ్రహం తెప్పించింది.ఆవ్యవహారం అంతా మీడియాలో ప్రసారం కావడంతో విషయం యూసఫ్ అలీ దృష్టికి చేరింది. ఆయన తన సిబ్బందిని పంపి రుణం మొత్తం చెల్లించడమే కాకుండా, ఆమెకు రూ.10లక్షల ఆర్థిక సహాయం కూడా చేశారు. లులు గ్రూప్ మీడియా ప్రతినిధి ఆమెకు ఇంటి తాళం చెవి అందజేశారు. ఈ బిలియనీర్ చేసిన సహాయం ప్రతిఒక్కరినీ కదిలించింది. దీనిపై సంధ్య మీడియాతో మాట్లాడుతూ.. తన కుటుంబాన్ని దుర్భరస్థితి నుంచి బయటపడేసిన యూసఫ్ అలీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవలకాలంలో ఈ లులు ఛైర్మన్ స్టోరీలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఎప్పటికప్పుడు తన అభిమానులకు బిగ్ సర్‌ప్రైజ్‌లు ఇస్తూ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇటీవల ఒక అభిమానికి ఖరీదైన వాచ్ ఇచ్చారు. అలాగే ఒక యువతి ఈ బిలియనీర్‌తో సెల్ఫీ తీసుకోవడానికి ప్రయత్నిస్తుండగా అది గమనించిన అలీ ఆమె దగ్గరకు వచ్చి, నవ్వుతూ సరదాగా ఫోటోకు పోజులు ఇచ్చిన సంగతి తెలిసిందే.

## తొర్రూరులో పిచ్చి కుక్కల స్వైర విహారం

- ఒకేరోజు అంబేద్కర్ నగర్‌లో అయిదుగురిని కరిచిన వైనం
- ఉపయోగంలో లేని యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్
- పట్టించుకోని అధికారులు, పాలకులు
- భయభ్రాంతులకు గురవుతున్న పట్టణ ప్రజలు



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూర్ పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో పిచ్చికుక్కలు ఒకేరోజు అయిదుగురిని కరిచిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. అందులో చిన్నపిల్లలు నలుగురు, పెద్దలు ఒకరు, రెండు మేకలను మూరగుండ్ల రుద్రదీప్(4),మంగళపల్లి చరిష్మా (2),హర్షిత్(2),ఫాయిదా (3),మంగళపల్లి అనిల్ (30) అత్యంత దారుణంగా కరిచాయి. చిన్న పిల్లాడిని జుట్టు పట్టుకొని కరుస్తున్నాయని అడ్డుకోబోయిన అనిల్ కూడా కరిచాయని కాలనీవాసులు తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో పిచ్చికుక్కలు రోజురోజుకి పెరుగుతున్న మున్సిపాలిటీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలోని 11వ వార్డు 12వ వార్డు శివాలయం రోడ్డు మిగతా వార్డులలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను గాయపరుస్తున్నాయి. పాదాచారులను గాయపరుస్తున్నాయి కాగా కొందరు ఆసుపత్రుల పాలై గాయాల పాలైన సంఘటనలు చోటు చేసుకున్నాయి . ఇలాంటి దారుణమైన ఘటనకు కారకులు నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్న మున్సిపల్ అధికారులు, పాలకులు పూర్తి బాధ్యత వహించాలని తొర్రూరు డివిజన్ ప్రజలు డిమాండ్ చేసారు. కుక్కల పెరుగుదలను నివారించడం కోసం గతంలో ఏర్పాటు చేసిన యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ తూ తూ మంత్రాంగా చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం దానిని ఉపయోగించకుండా చోద్యం చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు, పాలకులు.ఇప్పటికైనా పట్టణ ప్రజల కోసం సరైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ సిబ్బంది స్పందించి కుక్కల నియంత్రణకు తగిన చర్యలు తీసుకొని ప్రజల ను గాయాలపాలు కాకుండా చూసేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు .





## డిఎస్సీకి ఎంపికైన వారికి నిరీక్షణ

### పోస్టింగ్ కౌన్సిలింగ్ ప్రక్రియ వాయిదా

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ డీఎస్సీ 2024 లో ఎంపికై ఉద్యోగాల్లో చేరేందుకు సిద్ధంగా ఉన్న నిరుద్యోగ యువతకు కొంత నిరీక్షణ తప్పేలా లేదు. ఉపాధ్యాయ పోస్టింగ్ కేటాయించేందుకు నిర్వహించే కౌన్సెలింగ్ వాయిదా పడింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాల్సిన కౌన్సెలింగ్ కొత్త తేదీలను త్వరలోనే ప్రకటిస్తామని విద్యాశాఖ తెలిపింది. ఈ మధ్య విడుల చేసిన డీఎస్సీ-2024 ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించిన వాళ్లకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ ఇచ్చారు. ఈ పత్రాలు తీసుకున్న 10,006 మందికి మంగళవారం నుంచి పోస్టింగ్ అలాట్ చేయాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియను వాయిదా వేస్తున్నట్టు విద్యాశాఖ వెల్లడించింది. డీఈవో ఆఫీస్‌లకు వెళ్లాల్సిన అవసరం లేదని పేర్కొంది. అభ్యర్థులందరికీ ప్రత్యేకంగా సమాచారం ఇచ్చారు. కొత్త తేదీలు త్వరలోనే ప్రకటిస్తామన్నారు. జిల్లాలకు సంబంధించిన డాటా ఇంకా పూర్తిస్థాయిలో రాకపోవడంతో ప్రస్తుతానికి కౌన్సెలింగ్ వాయిదా వేసినట్టు అధికారులు తెలిపారు. డాటా వచ్చిన వెంటనే కొత్త తేదీలు ప్రకటిస్తామన్నారు. ఒకట్రెండు రోజుల్లోనే ప్రకటన ఉంటుందని అంటున్నారు. జిల్లాలో కౌన్సిలింగ్ నిర్వహించాలి అంటే వివిధ జిల్లాలో ఉన్న వేకెన్సీలు, స్కూళ్ల డాటా లేటెస్ట్ ఉండాలి. దాన్ని ఇంటిగ్రేట్ చేయాల్సి ఉంటుంది. అందుకే ఈ ప్రక్రియ పూర్తి కాలేదని అధికారులు చెబుతున్నారు. ఈ డాటా లేకుండా కౌన్సెలింగ్ నిర్వహిస్తే గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.

## ఫాక్స్‌కాన్ ఘనత మాదేనన్న కెటిఆర్



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** లక్ష మంది తెలంగాణ యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఫాక్స్‌కాన్ కంపెనీని కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మరికొన్ని నెలల్లో కంపెనీ ప్రారంభం కానుండటం గర్వంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో మరిన్ని పెట్టుబడులు పెట్టి మరింత విస్తరిస్తారని ఆశిస్తున్నానని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హాన్ హాయ్ టెక్నాలజీ గ్రూప్‌నకు చెందిన ఫాక్స్‌కాన్ తెలంగాణలో రూ.1656 కోట్లకుపైగా పెట్టుబడితో కొంగరకలాన్‌లో పరిశ్రమను నెలకొల్పనుంది. దీనికి సంబంధించి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంతో 2023లో ఫాక్స్‌కాన్ ఒప్పందం చేసుకున్నది. గతేడాది మార్చి 15న కొంగరకలాన్‌లో కేటీఆర్ ఫాక్స్‌కాన్‌కు భూమిపూజ చేశారు. తాజాగా రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి సముఖత వ్యక్తం చేసింది.

## రాష్ట్రంలో చిత్తవుతున్న పత్తి రైతు


### ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం ఆడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న పెట్టుబడి సాయం అందించేలేదు, నేడు కష్టపడి పండించిన పంటను పంటను కొనుగోళ్లు చేయరా అని ప్రశ్నించారు. మార్కెట్‌కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలు ఎక్కడన్నారు. ఇందిరమ్మ రాజ్యమని చెప్పి దళారుల రాజ్యం తెస్తారా అని నిలదీశారు. బడే భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం చేస్తుండగా, ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో పత్తికి మద్దతు ధరకు మించి రూ.8,257 ఇస్తున్నారని, మరి తెలంగాణలో రేతుకు చెల్లిస్తున్నది కేవలం రూ.5 వేలేనా అని ప్రశ్నించారు. రెండేండ్ల క్రితం పత్తి ధర రూ.10 నుంచి రూ.15 వేలు పలికిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ అనర్థం ఏమిటని ఎక్స్ వేదిగా ఫైర్ అయ్యారు. 'బడా భాయ్ రాష్ట్రంలో పత్తి రైతుకు పట్టాభిషేకం. ఛోటా భాయ్ పాలనలో మాత్రం పత్తి రైతు చిత్తు. గుజరాత్ లో మద్దతు ధరకు మించి రూ.8,257 రేటు. మరి తెలంగాణలో పత్తి రైతుకు కేవలం రూ.5 వేలేనా?. మార్కెట్ కు దిగుబడి వచ్చినా సీసీఐ కేంద్రాలెక్కడ?. ఇందిరమ్మ రాజ్యమని దళారుల రాజ్యం తెస్తారా?. రెండేళ్ల క్రితం పత్తికి 10 నుంచి 15 వేల ధర. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏమిటీ అనర్థం?. నిన్న పెట్టుబడి సాయం అందించలేదు.. నేడు కష్టించి పండించినా కొనుగోళ్లు చేయరా..? పత్తి రైతుల జీవితాలతో కాంగ్రెస్ సర్కారు చెలగాటం. ముందుచూపు లేని ముఖ్యమంత్రి వల్లే ఈ అన్యాయం.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## రెండు రాష్ట్రాలకు పరిశీలకులుగా భట్టి, ఉత్తమ్, సీతక్క

**న్యూఢిల్లీ,అక్టోబర్15(ది క్రైమ్ న్యూస్):** మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రెండు రాష్ట్రాల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ మంగళవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేసింది. జార్ఖండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని నియమించారు. ఇక మహారాష్ట్రలోని 5 డివిజన్లకు 11 మంది పరిశీలకులను నియమించగా.. అందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కకు బాధ్యతలు అప్పగించారు.



# రోజూ ఈ జ్యూస్ తాగితే ఇన్ని లాభాలా..? ఇప్పటికైనా అలవాటు చేసుకోండి..!



జీర్ణ సమస్యలతో బాధపడేవారికి పైనాపిల్ జ్యూస్ చాలా మేలు చేస్తుంది. మీరు అతిసారం, కడుపు నొప్పి, మలబద్ధకం లేదా ఉబ్బరంతో బాధపడుతుంటే, పైనాపిల్ రసం మీకు సరైనది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఈ పండులో లభించే కాల్షియం, మెగ్నీషియం, ఇతర పోషకాలు పైనాపిల్స్‌లో తగినంత పరిమాణంలో కనిపిస్తాయి. ఇది ఎముకలు, దంతాలను బలపరుస్తుంది. పైనాపిల్ రసంలో పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి.



ముఖ్యంగా మాంగనీస్, కాపర్, విటమిన్ బి6, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, గాయం నయంకావటం, శక్తి ఉత్పత్తి చేయటానికి, కణజాల సంశ్లేషణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.ఇందులో ఐరన్, కాల్షియం, ఫాస్పరస్, జింక్, కోలిన్, విటమిన్లు కె, బి కూడా ఉంటాయి. పైనాపిల్ యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి అద్భుతమైన మూలం. ఇది గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయి. పైనాపిల్ రసంలో విటమిన్ ఎ లభిస్తుంది. ఇది కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పిల్లలకు పైనాపిల్ జ్యూస్ ఇవ్వడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. అనేక రకాల క్యాన్సర్‌తో పోరాడవచ్చు.. బ్రోమెలైన్ జీర్ణక్రియ, గుండె ఆరోగ్యంతో పాటు అనేక రకాల క్యాన్సర్‌ల నుండి మిమ్మల్ని కాపాడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఆస్తమా లక్షణాలను కూడా తగ్గించవచ్చు. పైనాపిల్ రసం ఉబ్బసంతో ఇబ్బంది పడేవారికి కూడా మేలు చేస్తుంది. పైనాపిల్ జ్యూస్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ శరీరాన్ని డ్యామేజ్ నుండి, ఇతర వ్యాధుల నుండి కాపాడుతుంది. ఇందులో బ్రోమెలైన్ అనే ఎంజైమ్‌ల సమూహం కూడా ఉంటుంది. ఇది వాపును తగ్గిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

# అవిసె గింజలతో ఆరోగ్యమే కాదు.. ఇలా వాడితే మెరిసే అందం మీ సొంతం!



మన శరీరానికి అవసరమైన ఎన్నో పోషకాలు అవిసె గింజల్లో ఉన్నాయి. కొలెస్ట్రాల్, డయాబెటిస్, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు, ప్రతిరోజూ అవిసె గింజలతో చేసిన ఆహారాన్ని తినడం వల్ల వాటిని అదుపులో ఉంచుకోవచ్చు. మన శరీరానికి ఎంతో అత్యవసరమైన ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు అవిసె గింజల్లో ఉంటాయి. ఇవి పిల్లలకు, పెద్దలకు, గర్భిణులకు చాలా అవసరం. అవిసె గింజలతో చేసుకుంటే రోజుకో లడ్డును తినవచ్చు. ఇది శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఫేస్ ప్యాక్: ఒక టీస్పూన్ అవిసె గింజలను కప్పు నీటిలో వేసి అరగంట పాటు నానబెట్టాలి. తర్వాత చిన్న మంటమీద నీరంతా జెల్‌గా మారేవరకు ఉడికించాలి. చల్లారిన తర్వాత జెల్‌ను ముఖానికి పట్టించాలి. కాసేపటి తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. రోజుకు ఒకసారి ఈ ప్యాక్ వేసుకుంటే చర్మంపై ఉన్న వాపు, మచ్చలు, మొటిమలు తగ్గుతాయి. రోజ్ వాటర్‌తో: అవిసెలను నీళ్లలో నానబెట్టి మిక్సీలో వేసి పేస్టులా చేసుకోవాలి. ఆ పేస్టులో రోజ్ వాటర్ కలిపి ముఖానికి పట్టించాలి. ఇలా చేయడం వల్ల అవిసె గింజల్లో ఉన్న పోషకాలు చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తాయి. స్క్రబ్ గా ఉపయోగపడుతుంది: చర్మంలో ఉండే మృత కణాలను తొలగించి చర్మాన్ని తాజాగా ఉంచడానికి అవిసె గింజల పొడి మంచి స్క్రబ్‌గా ఉపయోగపడుతుంది. ఇందుకోసం ఒక కప్పులో అవిసె గింజల పొడి, ఒక టేబుల్ స్పూన్ తేనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకుని పదిహేను నిమిషాల తర్వాత చల్లటి నీటితో ముఖాన్ని శుభ్రపరుచుకోవాలి. ఇలా చేస్తే చర్మం తాజాగా మారుతుంది. జుట్టు ఆరోగ్యానికీ: ఒక టీస్పూన్ అవిసె గింజల పొడిని చిన్న గిన్నెలో వేసి, ఒక గుడ్డును కొట్టి ఆ పొడిలో వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి, జుట్టుకు రాసుకుని అరగంట తర్వాత స్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు మెరుస్తుంది. చర్మం కాంతిమంతంగా మారుతుంది.

# 30 ఏళ్లు వచ్చేసరికి.. పురుషుల్లో వచ్చే అనారోగ్య సమస్యలు ఇవే!


సాధారణంగా వయసు పెరిగే కొద్దీ.. ఎన్నో రకాల అనారోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. ఇవి చాలా కామన్ విషయం. కానీ ఇప్పుడున్న రోజుల్లో చిన్న పెద్దా అనే వయసుతో సంబంధం లేకుండా అన్ని రకాల వ్యాధులు వస్తున్నాయి. వీటి పట్ల మొదట్లోనే జాగ్రత్తలు తీసుకోకపోతే.. చిన్న సమస్యలు కాస్తా పెద్ద సమస్యలుగా మారుతున్నాయి. అయితే ఆడవారి కంటే పురుషులు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తూ ఉంటారు. అస్సలు పట్టించుకోరు. అనారోగ్య సమస్యల లక్షణాలు కనిపించినా కేర్ చేయరు. ఆ తర్వాత ఆస్పత్రి పాలవ్వాల్సి వస్తుంది. ఇటీవల జరిగిన సర్వేల ప్రకారం.. 30 ఏళ్లు దాటిన పురుషుల్లో కొన్ని రకాల హెల్త్ ప్రాబ్లమ్స్ వచ్చే అవకాశాలు ఉన్నాయట. వీటిని ప్రారంభంలో గుర్తించకపోతే.. చివరికి ప్రాణాల మీదకే వస్తుంది. ఇంతకీ పురుషులకు 30 ఏళ్లు దాటాక వచ్చే సమస్యలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. ఎముకలు బలహీనం: 30 ఏళ్లు వచ్చిన తర్వాత పురుషుల్లో ఎముకలు




బలహీనంగా మారతాయి. ఈ వయసులో ఆహారం విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే.. శరీరంలో విటమిన్ డి, క్యాల్షియం లోపం ఏర్పడుతుంది. దీంతో కీళ్ల నొప్పులు, ఎముకలకు సంబంధించిన సమస్యలు రావచ్చు. కాబట్టి 30 ఏళ్ల వయసులో పురుషులు ఖచ్చితంగా క్యాల్షియం ఉండే ఆహారం తీసుకోవాలి. అలాగే వ్యాయామం కూడా చేయాలి. గుండె జబ్బులు: ప్రస్తుత కాలంలో ఉన్న ఆహారపు అలవాట్ల కారణంగా శరీరంలో చెడు కొలెస్ట్రాల్ అనేది విపరీతంగా పెరిగిపోతుంది.

ఈ కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. మీ లైఫ్ స్టైల్‌లో ఖచ్చితంగా మార్పులు చేసుకోవాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. బరువు పెరగడం: పురుషులకు 30 ఏళ్లు దాటాక.. బరువు అనేది పెరుగుతూ ఉంటారు. ఒత్తిడి, సరైన వేళకు సరైన ఆహారం తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల బరువు అనేది పెరిగిపోతారు. ఈ సమయంలో మీరు మీ శరీరంపై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలి. వ్యాయామాలు, వాకింగ్ వంటివి చేయడం వల్ల ఒత్తిడి, బరువు తగ్గుతాయి. క్యాన్సర్: పురుషులకు 30 ఏళ్ల వయసులో ప్రోస్టేట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. మూత్రంలో మంట, వృషణాల్లో నొప్పి, యూరిన్ సమస్యలు, ఇన్ ఫెక్షన్లు రావచ్చు. మీరు ఈ సమస్యలతో ఇబ్బంది పడితే టెస్టులు చేయించుకోవడం అవసరం.

# షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచే దివ్యాస్త్రాలు.. ఈ 5 జాగ్రత్తలు తప్పనిసరి!






డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఏడాది పొడవునా బ్లడ్ షుగర్ లెవెల్స్ అదుపులో ఉంచుకోవడం సవాలుతో కూడుకున్న విషయం. ముఖ్యంగా వేసవిలో షుగర్ లెవెల్స్‌ను తగ్గించుకోవడం అంత సులువు కాదు. అందుకే డయాబెటిక్ రోగులందరికీ వేసవి కష్టకాలంతో సమానం. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే వేసవిలో మీ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవచ్చంటున్నారు నిపుణులు. వోక్‌హార్డ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజిషియన్, డయాబెటాలజిస్ట్ డాక్టర్ మీరా.. డయాబెటిక్ రోగులను వేసవి ఎలా ప్రభావితం చేస్తుందో వివరించారు. సాధారణంగా అధిక వేడి వల్ల అలసట, డీహైడ్రేషన్ వంటి కారణాల వల్ల రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడం కష్టతరం అవుతుంది. అందుకే మధుమేహం ఉన్నవారు వేసవిలో మరింత జాగ్రత్తగా ఉంగాలి. ఎందుకంటే మధుమేహం ఉన్నవారు తమ శరీరంలోని నీటిని త్వరగా కోల్పోతారు. దీంతో సులభంగా నిర్జలీకరణానికి గురవుతారు. పైగా తక్కువ నీరు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీంతో రక్తనాళాలు, నరాల దెబ్బతినడం వంటి కొన్ని మధుమేహం సమస్యలు స్వేద గ్రంధులపై ప్రభావం చూపుతాయి. పైగా శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. ఇది హీట్ ఎగ్జాషన్, హీట్ స్ట్రోక్‌కు కారణమవుతుంది. ఒక్కోసారి ప్రాణాలు కూడా పోతాయి. అందుకే వేసవిలో షుగర్ లెవల్స్ అదుపులో ఉంచుకోవాలి. వేసవిలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ కింది జాగ్రత్తలు తీసుకుంటే హాయిగా ఉండొచ్చు. ఔ వేసవిలో మధుమేహాన్ని నియంత్రించడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు వీలైనంత హైడ్రేటెడ్‌గా ఉండాలి వేసవి కాలంలో అధిక వేడికారణంగా చెమట ద్వారా ఎక్కువ నీటిని కోల్పోతారు. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. నిర్జలీకరణం రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తుంది. అందుకే ఈ కాలంలో నీరు ఎక్కువగా తాగాలి. తద్వారా డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. కానీ చక్కెర కలిపిన తీపి పానీయాలకు దూరంగా ఉండాలి. ఆల్కహాల్ కెఫిన్ వద్దు ఆల్కహాల్, కెఫిన్ ఆధారిత పానీయాలు నిర్జలీకరణానికి దారితీస్తాయి. ఎందుకంటే ఇవి అధిక మూత్రవిసర్జనకు కారణం అవుతాయి. ఈ పానీయాలు శరీరంలో నీటిని కోల్పోవడానికి, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచడానికి దారితీస్తాయి. కాబట్టి అలాంటి డ్రింక్స్ తీసుకోవడం తగ్గించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలి వేసవిలో రక్తంలో చక్కెర స్థాయిని ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండాలి. వేడి వాతావరణంలో హృదయ స్పందన రేటు పెరిగి, అధిక చెమటలు పట్టవచ్చు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. అందుకే ఈ కాలంలో ఇన్సులిన్ మోతాదును మార్చుకోవాలి. ఇన్సులిన్ మోతాదును మార్చాలనుకుంటే వైద్యుడిని సంప్రదించి నిర్ణయం తీసుకోవాలి. శారీరకంగా చురుకుగా ఉండాలి శారీరకంగా చురుకుగా ఉండటం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. ఈ కాలంలో యాక్టివ్‌గా ఉండటానికి ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయాలి. ఇలాంటి చిన్నపాటి వ్యాయామాలు చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలో హెచ్చుతగ్గులు వస్తాయి. అందుకే వ్యాయామాలు చేసే ముందు, పూర్తి చేసిన తర్వాత దాన్ని పరీక్షించుకోవాలి. ఎండలో బయటకు వెళ్లకపోవడం బెటర్ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవడానికి వేసవి ఎండల నుంచి మిమ్మల్ని మీరు వీలైనంత ఎక్కువగా రక్షించుకోవాలి. వడదెబ్బ శరీరాన్ని ఒత్తిడికి గురి చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ఒకవేళ తప్పనిసరైతే చర్మానికి సన్ స్క్రీన్ రాసుకోవడంతోపాటు వడదెబ్బను నివారించడానికి టోపీ, సన్ గ్లాసెస్, గొడుగుతో బయటకు వెళ్లాలి. అలాగే, శరీరంలోని బహిర్గత భాగాలను కవర్ చేసేలా చూసుకోవాలి.

# గుట్టలాంటి పొట్టకు ఛూమంత్రం..





గసగసాలులో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. మసాలా దినుసు గసగసాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉన్నాయి. వీటిని రాగి, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫైబర్, మాంగనీస్ గొప్ప మూలంగా పరిగణిస్తారు. గసగసాలు అనేక వ్యాధుల నుండి రక్షించడంలో సాయపడతాయి. నాడీ వ్యాధులు, మధుమేహం, గుండె జబ్బులు వంటి వివిధ రకాల ఆరోగ్య సమస్యలను దూరం చేయడంలోగసగసాలుఉపయోగపడతాయి.ఇంకాఎసిడిటీ, మలబద్ధకం సమస్య నుంచి కూడా ఉపశమనం కలిగిస్తాయి. గసగసాలు.. బరువు తగ్గించడంలో కూడా ప్రభావవంతంగా ఉంటాయి. పొట్ట, నడుము చుట్టూ కొవ్వు పెరగడం వల్ల మీరు ఇబ్బంది పడుతుంటే గసగసాలు తీసుకోవడం చాలా మంచిది.. ఎందుకంటే ఇందులోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు బరువు తగ్గడానికి సహకరిస్తాయి. గసగసాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది.. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. రోజువారీ ఆహారంలో గసగసాలు చేర్చుకుంటే.. కొన్ని రోజుల్లోనే మార్పు వస్తుంది. ఇంకా గసగసాల సిరప్‌ను మార్కెట్ నుంచి కొనుగోలు చేసి, దానిని షర్బత్‌గా చేసుకుని తాగవచ్చు.ఇదితీసుకోవడం వల్లఎక్కువసేపు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. దీంతో బరువు క్రమంగా తగ్గుతుంది.గసగసాలు, పాలు కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. దీని వినియోగం వల్ల కండరాలు, ఎముకలు బలపడతాయి. ఒక గ్లాసు పాలలో 1టేబుల్ స్పూన్ గసగసాలు వేసిమరిగించి గోరువెచ్చగా ఉన్నప్పుడు త్రాగాలి.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీళ్లు తాగితే ఏమవుతుందో తెలుసా..?

కొత్తిమీర నీరు ఎసిడిటీ, పిత్తాను తగ్గించడంలో చాలా మేలు చేస్తుంది. కొత్తిమీరలోని గుణాలు పొట్టకు మేలు చేస్తాయి. కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపులో యాసిడ్ స్థాయి తగ్గుతుంది. ఎసిడిటీ వల్ల వచ్చే మంట, నొప్పి తగ్గుతుంది. కొత్తిమీరలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది అసిడిటీ వల్ల వచ్చే సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొత్తిమీర నీరు తాగడం వల్ల కడుపు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. కొత్తిమీర నీరు మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. కొత్తిమీరలో అధిక పీచు ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కొత్తిమీర గింజలలో ఉండే థైమోల్ అనే పదార్ధం మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే జీర్ణ రసాల స్రావాన్ని పెంచుతుంది. అలాగే, కొత్తిమీర నీటిని తీసుకోవడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. బరువు నియంత్రణ, బరువు తగ్గడంలో కొత్తిమీర నీరు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కొత్తిమీరలో ఉండే ఫైబర్ కడుపు నిండుగా ఉంచుతుంది. ఆకలి దప్పులను తగ్గిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బరువు నియంత్రణలో సహాయపడుతుంది. కొత్తిమీరలో ఉన్న పాలీఫెనాల్ యాంటీ ఆక్సిడెంట్లు కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. థైరాయిడ్ సమస్యలకు సహజ నివారణగా పనిచేస్తుంది. కొత్తిమీర ఆకులు, కాండం యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి సరైన థైరాయిడ్ పనితీరుకు సహాయపడతాయి. మీరు దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తాగితే అద్భుత ఫలితం ఉంటుంది. కొత్తిమీరలో గ్లైసెమిక్ 33 మాత్రమే ఉంది. ఇది చాలా తక్కువ. అటువంటి పరిస్థితిలో, ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు ప్రయోజనకరంగా చెప్పవచ్చు. పచ్చి కొత్తిమీర శరీరంలో చక్కెర స్థాయిని తగ్గించి, ఇన్సులిన్ మొత్తాన్ని పెంచుతుంది. అలాగే, రక్తంలో చక్కెర తక్కువగా ఉంటే కొత్తిమీర నీటిని తాగకూడదు. అది రక్తంలో చక్కెరను తగ్గిస్తుంది.



# జట్టుకు ఎంపిక కావడం ఎంత కష్టమే..!




టీమ్ ఇండియాలో నలుగురు బలమైన ఆటగాళ్లు ఉన్నారు. అయితే, ఈ ఆటగాళ్లంతా అంతర్జాతీయ క్రికెట్ నుంచి త్వరలో రిటైర్ కావచ్చు అని తెలుస్తోంది. ఇప్పటికే ఈ నలుగురు ఆటగాళ్లను టీమ్ ఇండియా నుంచి బీసీసీఐ తొలగించింది. ఈ నలుగురు భారతీయ ఆటగాళ్ల అంతర్జాతీయ కెరీర్ దాదాపు ముగిసింది. భారత జట్టు తలుపులు కూడా వీరికి క్లోజ్ చేసినట్లు తెలుస్తోంది. కానీ, వీరు ఇంకా రిటైర్మెంట్ ప్రకటించలేదు. భారత క్రికెట్ జట్టులో ఎంపిక కావడం ఎంత కష్టమో, టీమ్ ఇండియాలో నిలదొక్కుకోవడం అంతకన్నా చాలా రెట్లు కష్టం. 2012లో భువనేశ్వర్ కుమార్ కెరీర్ ప్రారంభించినప్పుడు, స్వింగ్ అతని బలం. నేటికీ దానిని నమ్ముకున్నాడు. కానీ, ఇటీవల అతని ప్రదర్శన చాలా పేలవంగా ఉంది. భువనేశ్వర్ టెస్ట్ క్రికెట్‌లో తన స్వింగ్ బౌలింగ్‌ను కూడా నిరూపించుకున్నాడు. అయితే, దురదృష్టవశాత్తు భువీ గాయాల కారణంగా చాలాసార్లు జట్టులోకి, వెలుపల వస్తూ వెళ్తున్నాడు. 2018లో గాయం కారణంగా, భువీ టెస్ట్ క్రికెట్ వంటి సుదీర్ఘ ఫార్మాట్‌లకు దూరం కావడం ప్రారంభించాడు. అప్పటి నుంచి అతనికి ఒక్క టెస్టులో కూడా ఆడే అవకాశం రాలేదు. ఇప్పుడు భువీకి టెస్టు క్రికెట్ ముగిసినట్టేనని తేలిపోయింది. భువనేశ్వర్ కుమార్ భారత్ తరపున మూడు ఫార్మాట్లలో ఆడాడు. భువనేశ్వర్ కుమార్ భారత్ తరపున 21 టెస్టుల్లో 63 వికెట్లు, 121 వన్డేల్లో 141 వికెట్లు, 87 టీ20ల్లో 90 వికెట్లు పడగొట్టాడు. టెస్టు మ్యాచ్‌ల తర్వాత ఇప్పుడు వన్డే, టీ20 జట్ల నుంచి కూడా అతడిని తప్పించారు. వృద్ధిమాన్ సాహా చాలా మంచి వికెట్ కీపర్. అయితే, అతనికి టెస్టు క్రికెట్‌లో ఆడే అవకాశం రాలేదు. సాహా 2010లో దక్షిణాఫ్రికాపై టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. అప్పటి నుంచి సాహా కేవలం 40 టెస్టు మ్యాచ్‌లు మాత్రమే ఆడగలిగాడు. 40 ఏళ్ల వృద్ధిమాన్ సాహాకు సంబంధించి, భారత జట్టు మేనేజ్‌మెంట్ సెలెక్టర్లకు వారి భవిష్యత్తు ప్రణాళికలలో చేర్చలేదు. 2022లో శ్రీలంకతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో మొండిచేయి చూపించారు. ఇప్పుడు మళ్లీ టెస్టు జట్టులోకి పునరాగమనం చేయగలడన్న ఈ ఆటగాడి ఆశలు దాదాపుగా ముగిశాయి. సాహా టెస్ట్ కెరీర్ గురించి మాట్లాడితే, అతను 40 టెస్టుల్లో 29.41 సగటుతో 1353 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతని బ్యాట్ నుంచి 3 సెంచరీలు, 6 అర్ధ సెంచరీలు కనిపించాయి. చెన్నైలో ఇంగ్లండ్‌పై కరుణ్ నాయర్ ట్రిపుల్ సెంచరీ చేసినపుడు కరుణ్ నాయర్ లాంగ్ హార్స్ అని అనిపించినా, ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. ట్రిపుల్ సెంచరీ చేసిన తర్వాత, అతను రాణించలేకపోయాడు. అందుకే అతను జట్టు నుంచి తొలగించారు. కరుణ్ నాయర్ నవంబర్ 2016లో ఇంగ్లండ్‌పై తన అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత అతను చివరిసారిగా మార్చి 2017లో ఆస్ట్రేలియాతో ఆడాడు. అతను తన కెరీర్‌లో కేవలం 6 టెస్టు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 62.33 సగటుతో 374 పరుగులు చేశాడు. టెస్టుల్లో అతని అత్యధిక స్కోరు 303 పరుగులు.టీమిండియా ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మ అంతర్జాతీయ కెరీర్ దాదాపుగా ముగిసింది. ఇషాంత్ శర్మ చివరిసారిగా నవంబర్ 2021లో న్యూజిలాండ్‌తో జరిగిన కాన్పూర్ టెస్టులో కనిపించాడు. ఆ మ్యాచ్‌లో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. నవంబర్ 2021లో న్యూజిలాండ్‌తో కాన్పూర్ టెస్ట్ ఆడిన తర్వాత, ఇషాంత్ శర్మకు మళ్లీ టీమ్ ఇండియాకు ఆడే అవకాశం ఇవ్వలేదు. టీమ్ ఇండియాలో పోటీ నిరంతరం పెరుగుతోంది. షమీ, బుమ్రా, సిరాజ్ లాంటి బౌలర్లు టెస్టు ఫార్మాట్‌లో రాణిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టీమ్ ఇండియా నుంచి ఇషాంత్ శర్మ కార్డు కట్ అయింది. ఇషాంత్ శర్మ 100కి పైగా టెస్టులు ఆడాడు. అందులో అతను తన పేరిట 311 వికెట్లు లిఖించుకున్నాడు. ఇషాంత్ శర్మ ఇప్పుడు ఐపీఎల్‌లో మాత్రమే కనిపిస్తున్నాడు. దీంతో ఇప్పుడు ఈ ఆటగాడు అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ చేయాల్సిందేనని తెలుస్తోంది.

# హర్మన్‌సేన ఆశలపై నీళ్లు చల్లాయి




హిళల టీ20 ప్రపంచకప్-2024.. ఆరంభం నుంచే తడబడ్డ భారత జట్టు సెమీ ఫైనల్ చేరాలంటే.. పాకిస్తాన్- న్యూజిలాండ్ మ్యాచ్ ఫలితంపై ఆధారపడాల్సిన దుస్థితి లో నిలిచింది. ఈ మ్యాచ్‌లో పాక్ గెలిస్తేనే హర్మన్‌ప్రీత్ సేన టాప్-4కు చేరుతుంది. కాబట్టి.. దాయాది ఎలాగైనా గెలవాలని ఈసారి టీమిండియా అభిమానులు కూడా కోరుకున్నారు. కానీ.. ఫ్యాన్స్ ప్రార్థనలు ఫలించలేదు. చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ కివీస్ చేతిలో చిత్తుగా ఓడింది. బౌలింగ్‌లో రాణించినా.. ఫీల్డింగ్‌లో మాత్రం చెత్త ప్రదర్శన కనబరిచింది. న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో 4.2, 5.2, 7.3, 15.5, 17.2, 19.1, 19.3, 19.5 ఓవర్ల వద్ద ఏకంగా ఎనిమిది క్యాచ్‌లు జారవిడిచింది. లక్ష్య ఛేదనలోనూ నిర్లక్ష్యపు షాట్లతో మూల్యం చెల్లించి.. తమ క్రికెట్ చరిత్రలోనే అత్యల్పస్కోరు (56 ఆలౌట్) నమోదు చేసింది. కివీస్ చేతిలో ఏకంగా 54 పరుగుల తేడాతో ఓడిపోయింది. టోర్నీ నుంచి తామూ నిష్క్రమిస్తూ.. భారత జట్టును కూడా ఇంటిబాట పట్టించింది పాకిస్తాన్ మహిళా టీమ్. ఈ నేపథ్యంలో పాక్ మహిళా జట్టు మాజీ కెప్టెన్ సనా మిర్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. "15 ఏళ్ల మా జట్టు ఆట తీరులో నేను ఇలాంటి చెత్త ప్రదర్శన ఎప్పుడూ చూడలేదు" అని సనా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మరోవైపు.. టీమిండియా మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా సైతం న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో పాకిస్తాన్ ప్రదర్శనపై స్పందించాడు. "ఆసియాలో.. మేము ఆటగాళ్లను 'డ్రాప్' చేయము.. వారికి కేవలం 'విశ్రాంతి'ని మాత్రమే ఇస్తాం.. అంతేకాదు.. మేమేమీ క్యాచ్‌లు 'డ్రాప్' చేయము.. కేవలం బంతిని గ్రౌండ్ మీద పెడతాము అంతే" అంటూ ఆకాశ్ చోప్రా వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. కాగా ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో పాకిస్తాన్ పురుషుల జట్టు ఓటమి తర్వాత.. రెండు, మూడో మ్యాచ్‌ల జట్టు నుంచి బాబర్ ఆజం, షాహిన్ ఆఫ్రిది వంటి స్టార్లను తప్పించి.. రెస్ట్ ఇచ్చామని కోచ్‌లు చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ పురుషుల, మహిళా జట్ల గురించి పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆకాశ్ చోప్రా ఇలా సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశాడు. ఇదిలా ఉంటే.. న్యూజిలాండ్ చేతిలో ఓటమి తర్వాత పాక్ మహిళా జట్టు కెప్టెన్ ఫాతిమా సనా మాట్లాడుతూ.. "మేము బాగానే బౌలింగ్ చేశాం. కానీ.. బ్యాటింగ్.. ముఖ్యంగా ఫీల్డింగ్ విభాగంలో మెరుగ్గా రాణించాల్సింది. మా జట్టులోని సీనియర్లు సైతం బ్యాటింగ్‌లో విఫలం కావడం ప్రభావం చూపింది. ఒకవేళ మేము గనుక బ్యాటింగ్‌లో రాటుదేలకపోతే.. మహిళా క్రికెటర్లుగా మా ఉనికికే ప్రమాదం వచ్చే అవకాశం ఉంది" అని పేర్కొంది.ఏదేమైనా.. పాకిస్తాన్ జారవిడిచిన ఆ ఎనిమిది క్యాచ్‌లు భారత జట్టు కొంపముంచాయి. సెమీస్ చేరాలన్న హర్మన్‌సేన ఆశలపై నీళ్లు చల్లాయి. దీంతో.. సహజంగానే కొంతమంది.. పాక్ కావాలనే చెత్తగా ఆడిందా అనే సందేహాలూ వ్యక్తం చేస్తున్నారు. అయితే, కివీస్ వంటి జట్టుతో మ్యాచ్ అంతతేలికైన విషయమేమీ కాదని విశ్లేషకులు అంటున్నారు.

# తొలి టెస్టుకు భారీ అడ్డంకి.. మ్యాచ్ రద్దు!



బంగ్లాదేశ్‌ను టెస్టు, టీ20 ఫార్మాట్‌లో క్లీన్‌స్వీప్ చేసిన భారత్.. స్వదేశంలో మరో టెస్టు సిరీస్‌కు సిద్ధమైంది. బుధవారం నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. బెంగళూరు వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించడానికి అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో భారత్ అగ్రస్థానంలో ఉంది. మరోవైపు శ్రీలంక పర్యటనలో ఘోరపరాజయం చవిచూసిన న్యూజిలాండ్ ఈ సిరీస్‌ను అయినా దక్కించుకోవాలని పట్టుదలతో సన్నద్ధమవుతోంది. గాయం కారణంగా కీలక బ్యాటర్ కేన్ విలియమ్సన్ దూరమవ్వడం కివీస్‌కు ప్రతికూలంగా మారింది. కాగా, భారత గడ్డపై ఇప్పటివరకు న్యూజిలాండ్ ఒక్కసారి కూడా వన్డే, టెస్టు సిరీస్ గెలవలేదు. మొత్తంగా ఇప్పటివరకు ఇరు జట్లు 62 టెస్టుల్లో తలపడగా భారత్ 22, న్యూజిలాండ్ 13 గెలిచాయి. 27 టెస్టులు డ్రాగా ముగిశాయి. అయితే తొలి టెస్టుకు వరుణుడు అడ్డంకిగా మారే అవకాశం ఉంది. మంగళవారం నుంచి బెంగళూరులో వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక మ్యాచ్ ప్రారంభమయ్యే బుధవారం భారీ వర్షం పడే అవకాశం ఉంది. టెస్టు ఆటలో మూడు రోజు (శుక్రవారం) మినహా మిగిలిన నాలుగు రోజులు వర్షం పడే ఛాన్స్ ఉంది. మరోవైపు వాతవారణ శాఖ ఈ వారం రోజులు బెంగళూరులో వర్షం పడే సూచనలు ఉన్నాయని వెల్లడించింది. ఇప్పటికే ఎల్లో వార్నింగ్ కూడా ఇచ్చింది. శుక్రవారానికి ఆరెంజ్ వార్నింగ్‌గా కూడా మార్చే అవకాశం ఉంది. మోస్తారు వర్షం కురిస్తే మ్యాచ్‌ను సజావుగా సాగించే అవకాశం ఉంటుంది. చిన్నస్వామి స్టేడియానికి ఆధునిక డ్రైనేజి వ్యవస్థ కలదు. అయితే అవుట్‌ఫీల్డ్ సిద్ధమవ్వడానికి డ్రైనేజీ వ్యవస్థతో పాటు సూర్యుని సాయం అవసరం. ఇటీవల బంగ్లాదేశ్‌తో జరిగిన ఆఖరి టెస్టుకు వరుణుడు ఆటంకం కలిగించాడు. దాదాపు రెండున్నర రోజుల పాటే ఆట సాగింది. కానీ టీమిండియా అద్భుత పోరాటంతో మ్యాచ్‌ను గెలిచింది. జట్టు వివరాలు భారత్: రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్). న్యూజిలాండ్: టామ్ లాథమ్ (కెప్టెన్), టామ్ బ్లండెల్, మైకేల్ బ్రేస్‌వెల్ (తొలి టెస్టుకు మాత్రమే), మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, మ్యాట్ హెన్రీ, డారిల్ మిచెల్, విల్ ఒరుర్కే, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ శాంట్నర్, బెన్ సీర్స్, ఇష్ సోధి (2,3 టెస్టులకు), టిమ్ సౌథీ, కేన్ విలియమ్సన్, విల్ యంగ్.

# స్పోర్ట్స్

## గిల్‌ను కాదని బుమ్రాకు అందుకే పగ్గాలు: రోహిత్ శర్మ



బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్, న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ప్రకటించిన భారత జట్టులో పెద్దగా మార్పులేమి లేవు. బంగ్లాతో సిరీస్‌కు 16 మందితో కూడిన భారత జట్టును ప్రకటించగా, కివీస్ సిరీస్‌కు మాత్రం యశ్‌దయాల్‌ను తప్పించి 15 మందితో కూడిన జట్టును వెల్లడించింది. అయితే ఆటగాళ్ల పేర్లు కాకుండా జట్టు ప్రకటనలో ఓ ప్రధాన మార్పు ఉంది. జస్‌ప్రీత్ బుమ్రా వైస్‌కెప్టెన్‌గా పేర్కొంది. బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌కు ఎంపిక చేసిన భారత జట్టులో వైస్ కెప్టెన్ ఎవరనే విషయాన్ని బీసీసీఐ పేర్కొనలేదు. అంతకుముందు శ్రీలంక పర్యటనకు ఎంపిక చేసిన జట్టుకు మాత్రం శుభ్‌మన్ గిల్‌ను వైస్‌కెప్టెన్‌గా నియమించింది. టీ20, వన్డే ఫార్మాట్లకు గిల్‌ను ఉపసారథిగా ఎంపిక చేసింది. అన్నిఫార్మాట్లు ఆడే ప్లేయర్‌కు సారథి బాధ్యతలు అందివ్వాలనే ఉద్దేశంతో, భవిష్యత్ సారథిగా గిల్‌ను సిద్ధం చేస్తున్నామని బీసీసీఐ పరోక్షంగా పేర్కొంది. కానీ లంక పర్యటనతోనే ఆ ఆలోచన ముగిసింది. తాజాగా, బుమ్రాను వైస్‌కెప్టెన్‌ను చేసింది. దీని గురించి మీడియా సమావేశంలో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా రేపటి నుంచి బెంగళూరు వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానున్న నేపథ్యంలో రోహిత్ మీడియాతో మాట్లాడాడు."బుమ్రా ఎంతో క్రికెట్ ఆడాడు. అతను ఆటను బాగా అర్థం చేసుకుంటాడు. బుమ్రా ఎంతో తెలివైనవాడు. దీని గురించి వ్యూహాత్మకంగా ఎక్కువగా చెప్పలేను. ఎందుకంటే అతను ఓ టెస్టు, కొన్ని టీ20లకు మాత్రమే కెప్టెన్సీ చేశాడు" "జట్టుకు ఏం అవసరమో బుమ్రా గొప్పగా అర్థంచేసుకుంటాడు. నాయకుడు కావాల్సిన పరిస్థితిలో బుమ్రా ముందుకు వస్తాడు. గత కొన్నాళ్లుగా అతను నాయకత్వ సమూహంలో ఉన్నాడు. యువ బౌలర్లకు మార్గనిర్దేశకం చేయడంలో, జట్టు ముందుకు సాగడంపై అంతర్గతంగా జరిగే చర్చలో బుమ్రా ఎప్పుడూ ఉంటాడు" అని రోహిత్ పేర్కొన్నాడు. కాగా, తొలి టెస్టుకు వర్షం ముప్పు పొంచిఉంది.

## తుదిజట్టులోకి సర్ఫరాజ్ చోటు దక్కేనా!

బంగ్లాదేశ్‌ను టెస్టు, టీ20 ఫార్మాట్‌లో క్లీన్‌స్వీప్ చేసిన భారత్ స్వదేశంలో మరో సిరీస్‌కు సిద్ధమైంది. బుధవారం నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. బెంగళూరు వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తుకు అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో భారత్ అగ్రస్థానంలో ఉంది. మరోవైపు శ్రీలంక పర్యటనలో ఘోరపరాజయం చవిచూసిన న్యూజిలాండ్ ఈ సిరీస్‌ను అయినా దక్కించుకోవాలని పట్టుదలతో సన్నద్ధమవుతోంది. గాయం కారణంగా కీలక బ్యాటర్ కేన్ విలియమ్సన్ దూరమవ్వడం కివీస్‌కు ప్రతికూలంగా మారింది. అయితే భారత గడ్డపై ఇప్పటివరకు న్యూజిలాండ్ ఒక్కసారి కూడా వన్డే, టెస్టు సిరీస్ గెలవలేదు. మొత్తంగా ఇప్పటివరకు ఇరు జట్లు 62 టెస్టుల్లో తలపడగా భారత్ 22, న్యూజిలాండ్ 13 గెలిచాయి. 27 టెస్టులు డ్రాగా ముగిశాయి. కాగా, తొలి టెస్టు ప్రారంభానికి ముందు భారత్‌కు ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మెడనొప్పితో బాధపడుతున్నట్లు తెలిసింది. మెడనొప్పి కారణంగా గిల్ అసౌకర్యంగా తలను కదిలిస్తున్నాడని, ప్రస్తుతం ఫిజియో పర్యవేక్షణలో ఉన్నాడని జాతీయ మీడియా పేర్కొంది. రేపటి ఉదయానికి గిల్ పూర్తిగా కోలుకోలేకపోతే, సర్ఫరాజ్ ఖాన్‌ను తుదిజట్టులోకి తీసుకోవాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తుందని సమాచారం. ఇటీవల ఇరానీ కప్‌లో సర్ఫరాజ్ ఖాన్ డబుల్ సెంచరీ సాధించాడు. బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌కు ఎంపికైనప్పటికీ తుదిజట్టులో సర్ఫరాజ్‌కు అవకాశం దక్కలేదు. ఇరానీ కప్ ఆడమని, రెండో టెస్టుకు ముందు అతన్ని జట్టు నుంచి బీసీసీఐ విడుదల చేసింది. అయితే సీనియర్ కేఎల్ రాహుల్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో న్యూజిలాండ్‌తో జరగనున్న తొలి టెస్టులోనూ సర్ఫరాజ్ నిరాశే ఎదురవుతుందని భావించారంతా. కానీ గిల్‌కు గాయమవ్వడంతో సర్ఫరాజ్‌కు ప్లేయింగ్ 11లో చోటు దక్కే అవకాశం వచ్చింది. కాగా, గిల్ గాయంపై బీసీసీఐ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌కు ఎంపికైన భారత జట్టు: రోహిత్ శర్మ(కెప్టెన్), జస్‌ప్రీత్ బుమ్రా(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్.

## ఫాస్ట్ బౌలర్ బెన్ సియర్స్ టెస్టు సిరీస్‌కు దూరం

బంగ్లాదేశ్‌ను టెస్టు, టీ20 ఫార్మాట్‌లో క్లీన్‌స్వీప్ చేసిన భారత్.. స్వదేశంలో మరో టెస్టు సిరీస్‌కు సిద్ధమైంది. బుధవారం నుంచి న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. బెంగళూరు వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించడానికి అవకాశాలు మెరుగుపర్చుకోవాలంటే ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం కానుంది. ప్రస్తుతం డబ్ల్యూటీసీలో భారత్ అగ్రస్థానంలో ఉంది. మరోవైపు శ్రీలంక పర్యటనలో ఘోరపరాజయం చవిచూసిన న్యూజిలాండ్ ఈ సిరీస్‌ను అయినా దక్కించుకోవాలని పట్టుదలతో సన్నద్ధమవుతోంది. అయితే సిరీస్ ప్రారంభానికి ముందు కివీస్‌కు మరో షాక్ తగిలింది. ఇప్పటికే గాయం కారణంగా కేన్ విలియమ్సన్ తొలి టెస్టుకు దూరమవ్వగా, ఫాస్ట్ బౌలర్ బెన్ సియర్స్ సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. మెకాలి గాయం కారణంగా టెస్టు సిరీస్ మొత్తానికి సియర్స్ అందుబాటులో ఉండట్లేదని న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు తెలిపింది. బెన్ సియర్స్ స్థానంలో అన్‌క్యాప్డ్ ప్లేయర్ జాకబ్ డఫీని ఎంపిక చేసినట్లు కివీస్ బోర్డు వెల్లడించింది. శ్రీలంక పర్యటనలో బెన్ సియర్స్ మోకాలి నొప్పితో బాధపడ్డాడు. అయితే గత వారంలో న్యూజిలాండ్‌లో స్కాన్ చేయించుకోగా, తాజాగా గాయం తీవ్రత అధికంగా ఉన్నట్లు తెలిసింది. దీంతో సియర్స్ స్థానంలో జాకబ్‌ను తీసుకుంది. న్యూజిలాండ్ తరఫున జాకబ్ ఆరు వన్డేలు, 14 టీ20లు ఆడాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 269 వికెట్లు పడగొట్టాడు.కాగా, బెన్ సీయర్స్ ఒక్క టెస్టు, 17 టీ20లు ఆడాడు. ఏకైక టెస్టులో 5 వికెట్లు, టీ20ల్లో 19 వికెట్లు తీశాడు. న్యూజిలాండ్ జట్టు: టామ్ లాథమ్ (కెప్టెన్), టామ్ బ్లండెల్, మైకేల్ బ్రేస్‌వెల్ (తొలి టెస్టుకు మాత్రమే), మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, మ్యాట్ హెన్రీ, డారిల్ మిచెల్, విల్ ఒరుర్కే, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ శాంట్నర్, జాకబ్ డఫీ, ఇష్ సోధి (2,3 టెస్టులకు), టిమ్ సౌథీ, కేన్ విలియమ్సన్, విల్ యంగ్.




## కొత్త సినిమాను ప్రారంభించిన సాయిదుర్గా తేజ్


వైవిధ్యమైన కథలు ఎంచుకునే హీరోల్లో సాయి దుర్గా తేజ్ ఒకరు. 'విరూపాక్ష', 'బ్రో' తర్వాత ఇప్పుడు మరో ఆసక్తికరమైన కథతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ యంగ్ హీరో పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కొత్త సినిమాను ప్రకటించారు. ఎస్‌డిటి18 వర్కింగ్ టైటిల్‌తో ఇది తెరకెక్కనుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం ఓ మేకింగ్ వీడియోను విడుదల చేసింది. 'హనుమాన్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రంతో రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయం కానున్నారు. 'ధైర్యాన్నే తన కవచంగా, ఆశనే ఆయుధంగా చేసుకున్న ఈ వ్యక్తి అందరికోసం నిలబడతాడు. ఇది కేవలం ప్రారంభం మాత్రమే' అనే క్యాప్షన్‌తో ఓ వీడియోను విడుదల చేస్తూ చిత్రబృందం సాయి దుర్గా తేజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది.

## సుశాంత్ ఇంటిని కొనేసిన ఆదాశర్మ

### పబ్లిసిటీ కోసమే అన్న విమర్శలను తోసిపుచ్చిన నటి

బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఇంటిని నటి అదాశర్మ కొనుగోలు చేసిన తరవాత ఆ ఇంటిని రీమోడలింగ్ చేసి ఇటీవలే కుటుంబంతో సహా అక్కడికి షిఫ్ట్ అయ్యారు. అయితే.. ఆమె పబ్లిసిటీ కోసమే ఇలా చేస్తున్నారని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా వీటిపై అదా స్పందించారు. ఒక నటిగా తనకు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని ఇలాంటివాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అలాగే ఆ ఇంటిని ఉద్దేశించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. 'మన జీవితంలో చేయాల్సిన పనులు చాలా ఉంటాయి. అభిప్రాయాలు తెలపడానికి మన దేశంలో పూర్తి హక్కు ఉంటుంది. నేను ఈ ఇంటిని కొనుగోలు చేయడంపై కూడా ఎవరి అభిప్రాయాలు వాళ్లు వెల్లడించారు. 'నేను మంచి వ్యక్తిని' అని రుజువు చేసుకోవాల్సిన అవసరం లేదు. నాకు చేయాలనిపించినది నేను చేశా. నా కోసం ఎవరూ మారకూడదని నేను అనుకుంటాను. అదే రూల్ ఇతరులకు వర్తిస్తుంది. వారి కోసం నేను నా పద్ధతిని మార్చుకోను' అని చెప్పారు. ఇక సుశాంత్ ఇంటి గురించి మాట్లాడుతూ.. 'నాకు ఈ ఇల్లు ఎంతో నచ్చింది. మా అమ్మ, అమ్మమ్మతో కలిసి ఇక్కడ ఉంటున్నాను. ఈ ఇంట్లో ఏదో తెలియని శక్తి ఉంది' అని తెలిపారు. గతంలోనూ ఈ ఇంటిపై అదా ఇలాంటి కామెంట్సే చేశారు. సుశాంత్ ఇంటిని చూడగానే తనకు ఎంతో పాజిటివ్‌గా అనిపించిందన్నారు. అందుకే కొన్నట్లు వెల్లడించారు. మొత్తం రీమోడలింగ్ చేశానన్నారు. మొదటి అంతస్తుని గుడిలా మార్చేసి నట్లు చెప్పారు. ఒక గదిని మ్యూజిక్ రూమ్‌గా, మరో దాన్ని డ్యాన్స్ స్టూడియోగా చేశానన్నారు. టెర్రస్ మొత్తం గా÷-దర్గ÷న్‌లా మార్చేసినట్లు తెలిపారు. నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ 2020 జూన్ 14న ఆత్మహత్య చేసుకున్నారు. తన నివాసంలోనే ఉరి వేసుకున్నారు. వ్యక్తిగత కారణాల వల్ల మానసిక కుంగుబాటుకు గురి కావడంతోనే ఆయన మృతి చెందారని పోలీసులు తెలిపారు. ఇప్పుడు అదే ఇంటిని అదా కొనుగోలు చేసి అందులోకి షిఫ్ట్ కావడంతో బాలీవుడ్‌లో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.







## గేమ్‌ఛేంజర్‌కు పోటీగా తండేల్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య నటిస్తోన్న ప్రాజెక్ట్ తండేల్ రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని చందూ మొండేటి డైరెక్ట్ చేస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు చాలా రోజుల క్రితమే ప్రకటించగా.. తండేల్ విడుదల వాయిదా పడే అవకాశాలున్నాయంటూ మరో వార్త తెరపైకి వచ్చింది. తాజాగా తండేల్ సంక్రాంతి బరిలో నిలువబోతుందన్న అప్‌డేట్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. మరోవైపు రాంచరణ్ టైటిల్ రోల్ పోషిస్తున్న గేమ్ ఛేంజర్ 2025 జనవరి 10న విడుదల కానుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారని తెలిసిందే. ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద గేమ్ ఛేంజర్‌తో పోటీ పడటం ఖాయమైపోయినట్టే. మరి తండేల్ రిలీజ్‌పై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి. తండేల్‌లో సాయిపల్లవి శ్రీకాకుళం అమ్మాయి సత్య పాత్రలో నటిస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడం విశేషం. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ లుక్‌లో చైతూ మత్స్యకారుడిగా మాస్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు.





## టెంపుల్ ట్రెజరీ ఆధారంగా నాగబంధం

'పెదకాపు' చిత్రంతో పరిచయమైన విరాట్‌కర్ణ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్'. నభా నటేశ్ కథానాయిక. అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్, తారక్ సినిమాస్ సంస్థలతో కలిసి ఎన్.ఐ.కె.స్టూడియోస్ పతాకంపై కిశోర్ అన్నపురెడ్డి నిర్మిస్తున్నారు. లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పకులు. ఈ సినిమా ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. అగ్ర కథానాయకుడు చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరై ముహూర్తపు సన్నివేశానికి క్లాప్‌నిచ్చారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు అజయ్ భూపతి గౌరవ దర్శకత్వం వహించారు. ఏషియన్ సునీల్ చిత్రబృందానికి స్క్రిప్ట్‌ని అందజేశారు. తిరువనంతపురంలోని పద్మనాభ స్వామి ఆలయంలో నిధి, పూరి జగన్నాథ ఆలయంలో రత్న భాండాగారాన్ని తెరిచిన తర్వాత గుప్తనిధుల అంశం చర్చనీయాంశంగా మారింది. నాగబంధం రక్షణలో ఉన్న అలాంటి 108 దేవాలయాలతో ముడిపడిన కథ ఇది. భక్తి, సాహసాలు, అంతుచిక్కని రహస్యాలతో ఓ శక్తిమంతమైన కథని తయారు చేశారు అభిషేక్ నామా. ఈ నెల 23 నుంచే రెగ్యులర్ చిత్రీకరణని ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేస్తామని సినీ వర్గాలు తెలిపాయి. కథానాయకుడు విరాట్‌కర్ణ మాట్లాడుతూ ఈ సినిమా చాలా బాగుంటుంది. చిరంజీవి చేతులమీదుగా ప్రారంభం కావడం ఆనందంగా ఉందని అన్నారు. ఐశ్వర్య మేనన్, జగపతిబాబు, జయప్రకాశ్, మురళీశర్మ, బి.ఎస్.అవినాశ్ తదితరులు నటిస్తున్నారు.

## వాళై చిత్రంతో అద్భుత నటన

### దర్శకుడి ప్రతిభ అంటున్న నటి నిఖిలా విమల్

తాను ఒక పరికరాన్ని మాత్రమేనని, దర్శకుడు తనకు నచ్చిన రీతిలో మలచుకున్నారని హీరోయిన్ నిఖిలా విమల్ అన్నారు. మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ఆయన స్వీయ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం 'వాళై'ఇటీవల విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సినిమాలో పూంగొడి టీచర్‌గా కీలక పాత్రలో నటించి ప్రేక్షకులను మెప్పించిన నిఖిలా విమల్ చిత్రంలో నటించిన తన అనుభవం, పూంగొడి టీచర్ పాత్రను దర్శకుడు మలిచిన తీరు వర్ణించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'వాళై' సినిమాలో నటించే అవకాశం రావడం గొప్ప విషయం. ఆ పాత్రకు తగినట్టుగా దర్శకుడు నన్ను మలుచుకున్నారన్నారు. నేను ఒక పరికరాన్ని మాత్రమే. 'కర్ణన్' చిత్రంలో హీరోయిన్ రజీషా విజయన్ పాత్రకు డబ్బింగ్ చెప్పడానికి చెన్నైకి రాగా ఆ సమయంలోనే 'వాళై'చిత్రం గురించి దర్శకుడు చెప్పారు. చెప్పిన మాట ప్రకారం చిత్రాన్ని నిర్మించి, అందులో నా కెరీర్‌లో నిలిచిపోయే పాత్రను ఇచ్చిన దర్శకుడికి రుణపడి ఉంటాను' అని పేర్కొన్నారు.



## ఇడ్లీ కొట్టుతో వస్తోన్న నిత్యామీనన్

ఎంచుకునే ప్రతి పాత్ర లోనూ తన సహజమైన నటనతో సినీప్రియుల్ని మెప్పిస్తుంటుంది అందాల తార నిత్యామేనన్. ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ అవార్డును సొంతం చేసుకున్న ఈమె.. తమిళ కథానాయకుడు ధనుష్‌తో కలిసి 'ఇడ్లీ కడై'(ఇడ్లీ కొట్టు) అనే చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. 'కొత్త ప్రకటన.. కొత్త ప్రయాణం... 'ఇడ్లీకడై' అనే వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల వేదికగా ఓ ఫొటోను పంచుకుంది నిత్య. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంభమైనట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని ధనుష్ తెరకెక్కిస్తున్నారు. డాన్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రకాశ్‌రాజ్, షాలినీ పాండే తదితరులు నటిస్తున్నారు. 'తిరు' చిత్రంలో స్నేహితులుగా కనిపించి అభిమానుల్ని అలరించిన ధనుష్, నిత్య.. మరి ఈసారి తెరపై ఎలాంటి మ్యాజిక్ సృష్టిస్తారో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com